

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

టీడీపీ హయాంలో 2029 విజన్ రూపొందించాం. అమరావతి, పోలవరం, పరిశ్రమలకు పెద్దపీట వేశాం. టీడీపీ-జనసేన గెలుపును ఎవరూ ఆపలేరు. వచ్చే రాజకీయ తుపానుకు శ్రీకాకుళం నాంది. ప్రజా వ్యతిరేకత పెనుతుపానుగా మారుతోంది. వైసీపీ చిత్తుచిత్తుగా ఓడి బంగాళాఖాతంలో కలవడం ఖాయం. జగన్ పాలనలో పేదలు నిరు పేదలయ్యారు. వైసీపీ నాయకులు మాత్రం ధనవంతులయ్యారు. ప్రజలకు రూ.10 ఇచ్చి రూ.వంద దోచుకునే దొంగ ప్రభుత్వం ఇది.

– నారా చంద్రబాబునాయుడు

## చేసింది శూన్యం.. డప్పు ఘనం

జగన్ బడాయి కబుర్లపై మండిపడ్డ దేవినేని

7

## ఓటమి భయంతో జగన్‌రెడ్డి కులాల కుంపట్లు

- వీరంకి గురుమూర్తి

8

## ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

10



## టీడీపీ - జనసేన పొత్తు

# సూపర్ హిట్

- పొత్తును చెడగొట్టేందుకు జగన్ కుట్రలు
- జగన్‌రెడ్డి పేదవాడంటే జనం నవ్వుతున్నారు
- ఉత్తరాంధ్ర ద్రోహి ముఖ్యమంత్రి
- అబద్ధాలు చెప్పడంలో పీహెచ్‌డీ చేశారు
- నష్టాల్లో ఉన్న ఆర్టీసీని పట్టించుకోడు... కోట్లఖర్చుతో బుల్లెట్‌ప్రూఫ్ బస్సులు
- శ్రీకాకుళం రా... కదలిరా సభలో చంద్రబాబు

- వివరాలు 4,5 పేజీల్లో..

44

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



మండల బూత్ లెవెల్ క్యాడరుతో నేడు వైసీపీ కీలక భేటీ. ఎన్నికలలో ఎలా పనిచేయాలో క్యాడరుకు జగన్ దిశానిర్దేశం చేస్తారు.

వేస్తానంటే నోటు కొట్టు
వేయనంటే చితక్కొట్టు!
వోటరుకే వొట్టుపెట్టు
లేదంటే.. చచ్చినట్టు!!

ఇదే కదర మన -నీతి
అనుసరించు అవినీతి!
ఎవరేమైపోతే -మనకేం
మారదుగా అసురజాతి!!

మాట తప్పు మడమ తిప్పు
వీలైతే.. నోటు కప్పు
వోటర్లతో మనకేంపని
దొంగవోట్ల పురినివిప్పు!!

సమన్వయం భేటీలో
జగను చెప్పు పాఠమిదే!
ఫ్యానుగాళ్లు రెచ్చిపోయి
అనుసరించు రూటు ఇదే!!

-మహాదేవ

## ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైకాపాకు బిగ్‌షాక్!

- టీడీపీలోకి ఎమ్మెల్యే పార్థసారథి, భవకుమార్, తుమ్మల చంద్రశేఖర్
- పసుపు కండువా కప్పి ఆహ్వానించిన లోకేష్

2



## నేటి నుంచి భువనమ్మ 'నిజం గెలవాలి'

3

## కుప్పం ప్రజలను అవమానించిన జగన్‌రెడ్డి

7

విశాఖ బీచ్‌లో ఒక్క రోజులోనే తెగిపోయిన ఫ్లోటింగ్ బ్రిడ్జి 6

## టీడీపీది అభివృద్ధి ముద్ర

# వైసీపీది రక్తపు మరక

కుప్పానికి నీళ్లంటూ జగన్ నోట అబద్ధాల వరద

- పులివెందులలో ఎండిపోతున్న పైర్లకు నీళ్లివ్వలేని సీఎం కుప్పానికి మేలు చేస్తాడా?
- హత్యా రాజకీయాలపై జగన్ మాట్లాడటమా?
- బాబాయిని చంపిందెవరో చెప్పు
- జగన్‌రెడ్డిపై మండిపడ్డ చంద్రబాబు

6

చైతన్యరథం

## ఉమ్మడి కృష్ణాజిల్లాలో

# వైకాపాకు బిగ్‌షాక్!

- టీడీపీలోకి ఎమ్మెల్యే పార్థసారథి, భవకుమార్, తుమ్మల చంద్రశేఖర్
- పసుపు కండువా కప్పి ఆహ్వానించిన లోకేష్

అమరావతి: అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలు షాకుమీద షాకులిస్తున్నారు. ఎన్నికల నాటికి ఆ పార్టీలో ఎంతమంది ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది. పెనమలూరు ఎమ్మెల్యే, ప్రముఖ బీసీ నాయకుడు కొలుసు పార్థసారథి, విజయవాడ నగర వైసీపీ అధ్యక్షుడు బొప్పన భవకుమార్, కమ్మ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ సోమవారం యువనేత లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉండవల్లిలోని నివాసంలో ముగ్గురు నేతలకు లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధిబాట పట్టాలంటే చంద్రబాబు ద్వారా మాత్రమే సాధ్యమని నమ్మి తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీతో కలసి పనిచేసేందుకు వచ్చిన పార్థసారథి, భవకుమార్, చంద్రశేఖర్‌తో పాటు చేరిన నాయకులకు అభినందనలు తెలిపారు.



తెలుగుదేశం పార్టీలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత, గౌరవం ఉంటాయని చెప్పారు. పార్టీలో చేరినవారిలో పెనమలూరు నియోజకవర్గం నుండి వల్లభనేని సత్యనారాయణ (ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్), నెరుసు రాజ్యలక్ష్మి (కంకిపాడు ఎంపీపీ) ధూళిపూడి కృష్ణకిషోర్(కంకిపాడు వైస్ ఎంపీపీ), రొండి కృష్ణా యాదవ్(జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్), మాదలి రామచంద్రారావు (మండల పార్టీ అధ్యక్షుడు), లోయ ప్రసాద్ (వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), లింగమనేని సత్యవేణి (సీతారామపురం సర్పంచ్), పోలవరపు బొబ్బి (తాడిగడప మాజీ ఎంపీటీసీ), పార్టీ నేతలు కొలుసు పోతురాజు, నిడుమోలు పూర్ణచంద్రరావు, కొడాలి రవి, మండవ ప్రగతి, నలి మాధవ్, దుద్దుకూరి వెంకటకృష్ణారావు, బోడపాడు శంకర్, విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి తుపాకుల మహేష్(వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి), పుప్పాల వెంకటసుబ్బారావు (సీనియర్ నాయకులు), మేకల విజయలక్ష్మి (గొల్లపూడి మార్కెట్ యార్డు డైరెక్టర్),చెన్ను సురేష్(విజయవాడ నగర వైసీపీ యూత్ జనరల్ సెక్రటరీ), ఇజ్జడ ప్రదీప్(విజయవాడ నగర వైసీపీ పబ్లిసిటీ విభాగం కార్యదర్శి), ఉప్పులేటి అనిత (విజయవాడ నగర వైసీపీ లీగల్‌సెల్ విభాగం కార్యదర్శి),పొలిమెట్ల దానియేల్(అఖిలభారత క్రిస్టియన్ ఫెలోషిప్ ప్రెసిడెంట్), నర్రా అరుణ్‌బాబు (వైసీపీ సిటీ యువజనవిభాగం కార్యదర్శి),సోనాసునీత,సోనా జయ కుమార్, సోనా రాజేశ్వరి, కురుముల రాజా, షేక్ నాగూర్, తదితర ముఖ్యనేతలు యువనేత లోకేష్ సమక్షంలో పార్టీలో చేరారు.














# జగన్ పాలనలో పత్రికా స్వేచ్ఛకు సమాధి

- ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శివపై దాడి దుర్మార్గం
- విలేకరులపై దాడులు, దౌర్జన్యాలు నిత్యకృత్యం
- ధ్వజమెత్తిన అచ్చెన్నాయుడు



అమరావతి: జగన్ పాలనలో పత్రికా స్వేచ్ఛకు సమాధి కడుతున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. కుప్పంలో జరిగిన సీఎం జగన్ సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శివ పై దాడిని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. ఓటమి భయంతోనే వైసీపీ ప్రభుత్వం ఇలాంటి అరాచకాలకు తెగబడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో పత్రికలకు, జర్నలిస్టులకు, మీడియాకు స్వేచ్ఛ లేకుండా పోయింది. సామాన్య పౌరుల నుంచి జర్నలిస్టుల వరకు ఎవరూ ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలను బయట పెట్టడానికి వీలులేకుండా నియంతృత్వ పోకడలు పోతున్నారు. ఆఖరికి పోలీసులు కూడా అధికార పార్టీకి కొమ్ము కాస్తూ వైసీపీ కార్యకర్తల్లాగా పనిచేస్తున్నారు. కుప్పం సభలో పోలీసుల ముందే వైసీపీ రౌడీ మూకలు రెచ్చిపోయారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్ధమవుతుంది. ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే అక్రమ కేసులు, దాడులు, దౌర్జన్యాలతో రాష్ట్రం అల్లకల్లోలంగా మారింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అక్రమాలను, ప్రజలను మోసగిస్తున్న వైనాన్ని తెలియజేస్తున్న మీడియా మిత్రులపై దాడి జరిగిందంటే ప్రజాస్వామ్యం దెబ్బతిన్నట్లే. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఎంతివాడిపైనైనా దాడి చేయడమే అధికారం పార్టీ అనుసరిస్తున్న మార్గం. ఫొటోగ్రాఫర్ పై దాడి జరుగుతున్నప్పుడు పోలీసులు పక్కనే ఉండి ఆపకపోవడం మరింత దుర్మార్గం? జగన్ రెడ్డి సాగిస్తున్న అక్రమ పాలనకు ముగింపు పలికే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. ఫొటోగ్రాఫర్ శివపై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

## నేటి నుంచి భువనమ్మ 'నిజం గెలవాలి'

- అరకు, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటన
- 4 రోజుల్లో 15 కుటుంబాలకు పరామర్శ
- నేడు సాలూరులో ఎన్టీఆర్ హెల్త్‌క్లినిక్ ప్రారంభించనున్న భువనమ్మ



అమరావతి:టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటన 27వ తేదీ, మంగళవారం నుండి తిరిగి ప్రారంభమవుతోంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక మనస్తాపానికి గురై మృతిచెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను ఓదార్చి,ధైర్యం చెప్పి,ఆర్థికసాయం అందించేందుకు భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న విషయంతెలిసిందే.ఇప్పటికి ఎనిమిది విడతలుగా సాగిన భువనమ్మ 9వ విడత పర్యటన మంగళవారం ప్రారంభమై అరకు, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గాల్లో సాగనుంది. నాలుగు రోజుల్లో 15 మంది కార్యకర్తల కుటుంబాలను భువనమ్మ పరామర్శించనున్నారు. అరకు, పాడేరు, సాలూరు, చోడవరం, యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో పర్యటిస్తారు.ఈ సందర్భంగా సాలూరు టౌన్‌లో ఎన్టీఆర్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తారు.పాడేరులో గిరిజన మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. 27వ తేదీ మధ్యాహ్నం 12:00గంటలకు భువనమ్మ విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు.3:40కి సాలూరుటౌన్‌లో హెల్త్‌క్లినిక్ ప్రారంభిస్తారు. రాత్రి 8:20కి అరకు చేరుకుని అక్కడ రాత్రి బస చేస్తారు.

## దైవంతో ఆటలొద్దు జగన్

*- యువనేత లోకేష్ హెచ్చరిక*



అమరావతి: జగన్ నియంతృత్వ పాలనలో నోరు విప్పటం కూడా పెద్ద నేరమేనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. తిరుమల ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వైసీపీ నాయకులు చేస్తున్న అకృత్యాలను బయటపెట్టిన ఆలయ గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులుపై వేటువేయడం దారుణమని ఎక్స్ వేదికగా లోకేష్ విమర్శించారు. తిరుమల కొండపై వైసీపీ నేతలు, కొంతమంది అధికారులు కలిసి చేస్తున్న దారుణాల గురించి రమణ దీక్షితులు నోటి నుండి భక్తులకు తెలిసేలా ఆ కలియుగ దైవమే చేశారు. చేసిన తప్పులు, పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సింది పోయి రమణ దీక్షితులుపై కేసు పెట్టడం, అరెస్ట్ చెయ్యాలని చూడటం జగన్ అహంకారానికి నిదర్శనం. దేవుడి జోలికి వెళ్లిన వారు ఎవ్వరూ బాగుపడినట్టు చరిత్రలో లేదు. దైవంతో ఆటలొద్దు జగన్ అని లోకేష్ హెచ్చరించారు.

## మూడు ముక్కలాట బ్యాచ్ పనులన్నీ ఇంతే: లోకేష్

విశాఖపట్నం బీచ్‌లో వైసీపీ నేతలు హడావుడిగా ప్రారంభించిన ఫ్లోటింగ్ బ్రిడ్జి రెండు ముక్కలుగా విరిగిపోవడంతో వైసీపీ సర్కారుపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.అదృష్టవశాత్తూ బ్రిడ్జి ముక్కలయిన సమయంలో దానిపై ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని అంటున్నారు. ఫ్లోటింగ్ బ్రిడ్జి ఒక్కరోజులోనే కొట్టుకుపోవటంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అబ్బాయ్ ప్రారంభించిన బస్ బే గాలికి ఎగిరిపోయింది. బాబాయ్ రిబ్బన్ కట్ చేసిన ఫ్లోటింగ్ బ్రిడ్జి అలలకు కొట్టుకుపోయింది. మూడు ముక్కలాట బ్యాచ్ పనులన్నీ ఇంతే.. అంటూ ఎక్స్‌లో లోకేష్ చురకలు వేశారు.

### చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై

## విచారణ 3 వారాలకు వాయిదా

న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు బెయిల్‌రద్దు పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. మూడు వారాల తర్వాత పిటిషన్‌పై తదుపరి విచారణ ఉంటుందని జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్‌తో కూడిన ధర్మాసనం తెలిపింది. స్కిల్‌కేసులో చంద్రబాబుకి హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది.

చంద్రబాబు కుటుంబం అధికారులను బెదిరిస్తోందని, వెంటనే బెయిల్‌రద్దు చేయాలంటూ ప్రభుత్వం తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును కోరారు. అందుకు సంబంధించిన వివరాలతో ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్ దాఖలు చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో బెయిల్ మంజూరు తర్వాత అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. చంద్రబాబు కుటుంబం ఒక డైరీలో అధికారుల పేర్లు నమోదు చేస్తోంది. వారు అధికారంలోకి వస్తే అందరిపై చర్యలు తీసుకుంటామని బెదిరిస్తోంది. నిందితుడి కుటుంబ సభ్యులు అధికారులను, దర్యాప్తు సంస్థను బెదిరిస్తున్నారు. వెంటనే బెయిల్ రద్దు చేయడానికి అనేక కారణాలు ఉన్నాయి. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి" అని ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ అన్నారు. ఈ వాదనలు విన్న ధర్మాసనం ఈ పిటిషన్ ప్రధాన ఉద్దేశం ఏమిటని ప్రశ్నించింది. దానికి సమాధానంగా బెయిల్ రద్దు చేయాలని కోరుతున్నట్లు ముకుల్ రోహత్గి చెప్పారు.

మరోవైపు.. ప్రభుత్వం లేవనెత్తిన ప్రతి అంశానికి తాము సమాధానం ఇస్తామని చంద్రబాబు తరఫు న్యాయవాది హరీష్ సాల్వే అన్నారు. దీనిపై స్పందించిన ధర్మాసనం రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. మూడు వారాల తరువాత తదుపరి విచారణ చేపట్టనున్నట్లు ప్రకటించింది.

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త**

## సీమను తిట్టే బాబు కావాలా... మంచి చేసే మీ బిడ్డ కావాలా? - జగన్

*- సాక్షి వార్త*



### నిప్పులాంటి నిజం

- తాను రాయలసీమకు ద్రోహం చేస్తూ... దాన్ని కప్పి పుచ్చుకోవడానికి చంద్రబాబును రాయలసీమ ద్రోహిగా చిత్రీకరించే ప్రయత్నం జగన్‌రెడ్డి పదే పదే చెస్తున్నాడు. రాయలసీమకు జీవనాడి కృష్ణా జలాలు. తన కేసుల మాఫీ కోసం కృష్ణా, గోదావరి జలాల్ని కేంద్రానికి ధారాదత్తం చేశారు. జలయజ్ఞంలో ధనయజ్ఞంపై విచారణలను తప్పించుకోవడానికి కృష్ణాలో మిగులు జలాలపై హక్కు కోరబోమని ఆయన తండ్రి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు లేఖ ఇచ్చి అన్యాయం చేశారు.
- చంద్రన్న ఐదేళ్ల పాలనలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై రూ.10,747 కోట్లు ఖర్చు చేశారు. జగన్‌రెడ్డి ఖర్చు చేసింది రూ.2,737 కోట్లు మాత్రమే. గండికోట నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించకుండానే నిర్దయగా గ్రామాల్ని నీటిలో ముంచేశారు. పంట కుంటలను రద్దుచేశారు. ముచ్చు మర్రిని కోర్టు వివాదాల్లో ఇరికించారు.ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాంను గల్లంతు చేసి 41మంది ప్రాణాలు తీశారు. చంద్రబాబు రాయలసీమను హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తే.. జగన్‌రెడ్డి హార్టికల్చర్ పంటలకు గిట్టుబాటు ధర కూడా ఇవ్వలేదు.
- విభజన చట్టం ప్రకారం రావాల్సిన రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీ నిధులు, కడప స్టీల్ ఫ్యాక్టరీని సాధించలేదు. చంద్రన్న ప్రభుత్వం కియా పరిశ్రమను స్థాపించి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించింది. రైతుల భూముల విలువ పెంచింది. అయితే వైసీపీ దర్టీ ఎంపీ కియా పరిశ్రమపై దాడి చేసి 13అనుబంధ పరిశ్రమలను తరిమేశారు. జాకీ పరిశ్రమను వెళ్లగొట్టారు. కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల్లో సోలార్ విండ్ ప్రాజెక్టులు స్థాపించి చంద్రన్న ప్రభుత్వం 13వేల మందికి ఉపాధి కల్పించింది. జగన్‌రెడ్డి ముఠా మైలవరం సోలార్ ప్లాంట్‌పై దాడి చేసి ధ్వంసం చేసింది.
- చంద్రబాబు ప్రభుత్వం ఎస్వీ యూనివర్శిటీకి వీసీగా ఎస్సీని, కృష్ణదేవరాయ యూనివర్శిటీకి వీసీగా బలిజ, ముస్లింలను, రాయలసీమ యూనివర్శిటీకి బీసీని,ద్రవిడ యూనివర్శిటీకి బీసీని వైస్ ఛాన్సలర్‌లుగా నియమించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం సామాజిక న్యాయం చేయలేదు.
- వేలాదిమందికి ఉద్యోగాలు కల్పిస్తున్న అమర్‌రాజా, జువారి సిమెంట్ ఫ్యాక్టరీల మూసివేతకు కుట్రలు చేశారు. రేణిగుంట రిలయన్స్ ఎలక్ట్రానిక్ క్లస్టర్ వెనక్కి వెళ్ళిపోయింది. రాయలసీమకు చట్టబద్ధమైన నీటి కేటాయింపులు 144 టీఎంసీలలో 60 శాతం మాత్రమే రిజర్వాయర్లలో నింపగలిగే స్థితి ఉంది. రిజర్వాయర్ల ముంపు రైతులకు తగు పరిహారం ఇవ్వనందున సామర్థ్యం మేరకు రిజర్వాయర్లలో నీరు నిల్వ చేయలేక పోతున్నారు. రాయలసీమ రైల్వే ప్రాజెక్టులకు భూసేకరణ చేయలేదు.
- అమరావతి - అనంతపురం గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వేను పులివెందులకు మళ్లించి అనంతపుర, కడప, కర్నూలు జిల్లాల పశ్చిమ ప్రాంతాలకు అన్యాయం చేశారు.జగన్‌రెడ్డి వచ్చాక హత్యలు, మానభంగాలు, అక్రమ కేసులు అధికమయ్యాయి. వైసీపీ ఎమ్మెల్సీ తన పార్టీకే చెందిన రామ కృష్ణారెడ్డిని హత్య చేయించారు.
- వివేకానందరెడ్డి హత్య కేసులోని ముగ్గురు సాక్షులు ప్రాణాలు కోల్పోయారు. గండికోట నిర్వాసితుల పరిహారంలో అవినీతి ప్రశ్నించిన శ్రీనివాసరెడ్డిని హత్య చేశారు. నంద్యాలలో అబ్దుల్‌సత్తార్ కుటుంబం మొత్తం రైలు పట్టాలకు బలైపోయింది. పలమనేరులో ముస్లిం విద్యార్థిని ఆత్మహత్యకు వైసీపీ నేత కారకులయ్యారు.పుంగనూరులో దళిత యువకుడు ఓం ప్రతాప్ ఆత్మహత్యకు కారకులయ్యారు. జగన్‌రెడ్డి అక్రమాలను ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారు.
- కక్ష సాధింపు రాజకీయాలను తిరిగి పెంచుతున్న జగన్ రెడ్డి రాయలసీమ ద్రోహి కాదా? తెలుగుగంగ, హంద్రీ నీవా, గాలేరు-నగరి, సోమశిల స్వర్ణముఖి లాంటి సాగునీటి ప్రాజెక్టులలో అధిక భాగం పూర్తి చేసింది ఎన్టీఆర్, చంద్రబాబే...పరిశ్రమలు,కేంద్ర విశ్వవిద్యాలయాలు, ఐర్డ్స్, స్విమ్స్ లాంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మహిళా విశ్వవిద్యాలయం, తిరుమలలో నిత్యాన్నదానం పెట్టింది టీడీపీ ప్రభుత్వాలే.
- వైయస్ కుటుంబ పాలనలో జగన్ రెడ్డి,ఆయన ముఠా మాత్రమే కుబేరులయ్యారు. గనులు, భూములు, ఎర్రచందనం కొల్లగొట్టి తెగబలిసిపోయారు. జగన్‌రెడ్డి కుంటుంబం వల్ల రాయలసీమ ప్రజలు నష్ట పోయారు. రాజధానిని మూడు ముక్కలు చేసే ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టాడు.
- రాయలసీమవాసులు జగన్‌రెడ్డి ముఠా మోసకారి ప్రచారాలకు మరోసారి మోసపోవడానికి సిద్ధంగాలేరు.విచ్చిన్న రాజకీయాలపై ప్రజాచైతన్యం మరింత పెరగాలి. జగన్‌రెడ్డి కుట్రలను పటాపంచలు చేసి రాయలసీమను కాపాడుకోవాలి,అభివృద్ధి చేసుకోవాలి.

చైతన్యరథం

# టీడీపీ - జనసేన పొత్తు సూపర్ హిట్



- పొత్తును చెడగొట్టేందుకు జగన్ కుట్రలు
- జగన్‌రెడ్డి పేదవాడంటే జనం నవ్వుతున్నారు
- ఉత్తరాంధ్ర ద్రోహి ముఖ్యమంత్రి
- అబద్ధాలు చెప్పడంలో పీహెచ్‌డీ చేశాడు
- నష్టాల్లో ఉన్న ఆర్టీసీని పట్టించుకోడు... కోట్లఖర్చుతో బుల్లెట్‌ప్రూఫ్ బస్సులు
- శ్రీకాకుళం రా... కదలిరా సభలో చంద్రబాబు

శ్రీకాకుళం: నేను పేదల ముఖ్యమంత్రిని, పేదవాడిని అని జగన్‌రెడ్డి చెబుతుంటే జనం నవ్వుతున్నారని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. రకరకాల పన్నులతో, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు భారీగా పెంచేసి సామాన్య ప్రజలపై మోయలేని భారంమోపిన జగన్‌రెడ్డి పేదల పక్షపాతి అంటే జనం ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. టీడీపీ-జనసేన పొత్తు సూపర్‌హిట్ అన్నారు. శ్రీకాకుళంలో సోమవారం జరిగిన రా..కదలిరా సభలో చంద్రబాబు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా టీడీపీకి కంచుకోట అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఆదరిస్తున్న మీరు మళ్లీ ఆదరిస్తారని నమ్ముతున్నా. ఈ జిల్లా నా మనసుకు ఎంతో దగ్గర. నేను ఎప్పుడూ అభిమానించే జిల్లా. రాష్ట్రానికి సమర్థమైన నాయకత్వాన్ని అందించిన జిల్లా ఇది.నా మిత్రుడు, ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ ఎర్రన్నాయుడు సొంత జిల్లా ఇది. బీసీ సింహం ఎర్రన్నను స్మరించుకుంటూ సభను మొదలు పెడదాం అన్నారు. అరాచక పాలనకు ముగింపు పలికేందుకు మీరు సిద్ధంగా ఉన్నారా లేదా సభకు భారీ సంఖ్యలో హాజరైన జనాన్ని ప్రశ్నించారు. వైసీపీ రాక్షస పాలనలో అందరం బాధితులమే. నేనూ బాధితుడినే. అచ్చెన్నాయుడిని ఎలా అరెస్ట్ చేశారో చూశాం. కళా వెంకట్రావుపై తప్పుడు కేసులు పెట్టారు. రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం. విభజనతో రాష్ట్రం నష్టపోయింది. అభివృద్ధి చేయాలనే పంతంతో 2029 విజన్ తయారుచేసుకున్నాను. అమరావతి, పోలవరం, పరిశ్రమలకు పెద్దపీట వేశా. విభజన కంటే జగన్ రెడ్డి విధ్వంసపాలన వల్లే ఏపీ ఎక్కువ నష్టపోయింది. జగన్ పనిఅయిపోయింది. రాజకీయ తుఫాన్‌కు నాంది పడింది. ప్రజా వ్యతిరేకత పెను తుఫానుగా మారుతుంది. వైసీపీ చిత్తుచిత్తుగా ఓడుతుందని చంద్రబాబు అన్నారు.

**జగన్ పాలనలో పేదలు... నిరుపేదలయ్యారు**

జగన్ పాలనలో పేదలు మరింత నిరుపేదలయ్యారు. వైసీపీ నేతలు ధనవంతులయ్యారు. రూ.10 ఇచ్చి రూ.100దోచుకునే దొంగ జగన్‌రెడ్డి. యువతకు ఉద్యోగాల్లేవు.. నిత్యావసర ధరలు పెరిగాయి. మహిళలకు రక్షణ లేదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం 30ఏళ్ల వెనక్కు పోయింది. నేను పేదలమనిషిని అంటూత జగన్ కొత్త డ్రామా ఆడుతున్నాడు. రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్న నువ్వు పేదవాడివా? పేదలకు టిడ్కో ఇళ్లు కట్టివ్వకుండా హైదరాబాద్, బెంగుళూరు సహా అన్ని చోట్లా ప్యాలెస్‌లు కట్టుకున్నాడు. జగన్ ఏ విధంగా పేదవాడో చెప్పాలని సవాల్ చేస్తున్నా. 9 సార్లు కరెంటు చార్జీలు పెంచిన నువ్వు పేదల ప్రతినిధివా? రూ.200 వచ్చే బిల్లు రూ.800 రావడానికి నువ్వు కాదా కారణం? 3సార్లు ఆర్టీసీ చార్జీలు పెంచిన వ్యక్తి పేదవాడా? ఆర్టీసీ నష్టాల్లో ఉంటే పట్టించుకోడు. కోట్ల ఖర్చు చేసి బుల్లెట్‌ప్రూఫ్ బస్సులు ఏర్పాటు చేసుకుంటున్నాడు. అన్న క్యాంటీన్లు మూసేశాడు. పేదవాడికి అన్నం పెడితే సహించలేని వ్యక్తి పేదల ప్రతినిధా? మద్యం రేట్లు పెంచేశాడు. రూ.500 సంపాదిస్తే రూ.300 తాగుడికే పోతోంది. మరి మా ఆడబిడ్డలు ఇల్లు ఎలా నడుపుతారు. నాసి రకం మద్యంతో మహిళల మాంగల్యాలు తెంచుతు న్నాడు. పేదల రక్తం తాగే వ్యక్తి పేదల ప్రతినిధి అవుతాడా? మీ ఓటుతో కలియుగ భస్మాసురుడిని ఓడించేందుకు ప్రజలు సిద్ధమా అని చంద్రబాబు ప్రశ్నించారు.

**సురభి నాటకాలూ పనిచేయవు**

చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి ఈ జగన్‌రెడ్డి. ఐదేళ్ల పాలనలో ఒక్కో కుటుంబంపై రూ.8లక్షల భారం వేశాడు. జగన్‌రెడ్డి నాటకాల ముందు సురభి నాటకాలు కూడా పనిచేయవు. సాక్షి పత్రికకు రూ. వెయ్యి కోట్ల ప్రకటనలు ఇచ్చాడు. ఇతని సాక్షి పత్రిక కోసమే ప్రభుత్వం ఉందనుకుంటున్నాడు. చెత్త సలహాదారుల కోసం రూ.680 కోట్ల ప్రజాధనం దోచిపెట్టాడు. మీకు ఉద్యోగం రావాలన్నా... మీ భవిష్యత్ బాగుండాలన్నా టీడీపీ - జనసేన ప్రభుత్వం రావాలి. మీకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మాది. వర్క్ ఫ్రం హెూం చేసుకునేలా వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. యువత రోడ్డు మీదకు వచ్చి సైకిల్ ఎక్కి టీడీపీ-జనసేన జెండాలు పట్టుకోండి. కొత్త ఓటర్లు మీ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోండి. హైదరాబాద్ కంటే బ్రహ్మాండంగా ఉండాలని అమరావతి రాజధానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ తలసరి ఆదాయం కంటే మన ఆదాయం 35 శాతం తక్కువుంది. ఐదేళ్లు కష్టపడి 35 శాతం నుంచి 27 శాతానికి ఆ వ్యత్యాసం తగ్గించాం. తెలుగుదేశం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే మన పరిస్థితి ఇంకా మెరుగ్గా ఉండేది. జగన్ రెడ్డి అరాచకపాలన వల్ల ఏపీ-తెలంగాణ మధ్య తలసరి ఆదాయంలో ప్రస్తుతం తేడా 44 శాతానికి చేరింది. దీని వల్ల ఏడాదికి ప్రతి వ్యక్తి రూ.80వేలు నష్టపోతున్నట్లే. ప్రభుత్వం అంటే సంపదను సృష్టించాలి. ఆ సంపదను పేద ప్రజలకు ఇవ్వాలి. అప్పులు చేసి బటన్ నొక్కి, సహజవనరులను మింగేస్తే ప్రజలు నష్టపోతారు. టీడీపీకి సంపద సృష్టించడం తెలుసునని చంద్రబాబు అన్నారు.

**పొత్తుతో వైసీపీలో వణుకు**

టీడీపీ-జనసేన కూటమి సూపర్ హిట్. వైసీపీ నాయకులకు ప్యాంట్లు తడిచాయి. ఎక్కడికక్కడ భయం పట్టుకుంది. కనీసం వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదు. ఇన్‌ఛార్జులు అంటూ జాబితాలను విడుదల చేశారు...ఇప్పుడేమో వారు అభ్యర్థులు కాదని చెబుతున్నారు. ఇక నువ్వు దేనికి సిద్ధం జగన్‌రెడ్డి? నేను సవాల్ విసురుతున్నా 99మంది అభ్యర్థులను ప్రకటించి యుద్ధానికి మేము సిద్ధంగా ఉన్నాం. కానీ జగన్ రెడ్డి మాత్రం యుద్ధానికి రాకుండా ప్రారంభానికి ముందే పారిపోతున్నాడు. టీడీపీ-జనసేన పొత్తు మా కోసం కాదు...5 కోట్ల మంది ఆంధ్రుల భవిష్యత్తు కోసం పొత్తు పెట్టుకున్నాం. వైసీపీ విముక్త రాష్ట్రాన్ని తయారు చేయాలని నిర్ణయించుకున్నాం. మా నిర్ణయాన్ని ప్రజలు ఆమోదించారు. ప్రజలకు లేని బాధ వైసీపీకి ఎందుకు? వారికి మా కూటమి అంటే భయం. అందుకే కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చులు, విద్వేషాలు పెట్టి రెచ్చగొడుతున్నాడు. ఇటువంటి నీచ, చవట రాజకీయాలకు స్వస్తి పలుకుదాం. నేను ఎంపిక చేసిన అభ్యర్థులు ప్రజాభిప్రాయం ద్వారా ఎంపిక చేసిన వారే. ప్రజలు ఆమోదించిన వారికే సీట్లు ఇవ్వాలనే కొత్త విధానానికి నేను శ్రీకారం చుట్టాను. కోటి 30 లక్షల మందికి ఫోన్లు చేసి, వారి అభిప్రాయాలను తెలుసుకొని మంచి అభ్యర్థులను ప్రకటించాను. వారిని ప్రజలు ఆశీర్వదించాలి. మన ధ్యేయం వైసీపీని ఇంటికి పంపించాలి. రాజకీయాలకు పనికి రాని వ్యక్తి జగన్ మోహన్‌రెడ్డి అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

**ఉత్తరాంధ్రలో జగన్ ముఠా దోపిడీ**

ఎవడో సుబ్బారెడ్డి అనేవాడు కడప నుంచి వచ్చి ఇక్కడ భూములను కొట్టేస్తాడని, నేను కొట్టలేకపోతున్నాని రెవెన్యూ మంత్రి 'అధర్మాన' తెగ బాధపడుతున్నాడు. ఆ సుబ్బారెడ్డిని అరెస్ట్ చేసి జైలులో పెట్టివుంటే నేను శభాష్ అనేవాడిని. కానీ ఈ అధర్మాన మంత్రి అలా చేయడు. ఈ బందిపోటు దొంగలు మొత్తం జగన్ రెడ్డి గ్యాంగే. ఎక్కడ భూములుంటే, ఎక్కడ గనులుంటే అక్కడ వాలిపోతారు.వాళ్ళను చూస్తే స్పీకర్, మంత్రులు వణికిపోతున్నారు. నేను విశాఖను ఆర్థిక రాజధానిగా చేద్దామనుకుంటే జగన్‌రెడ్డి గంజాయి, నేరాల రాజధానిగా మార్చాడు.ఇక్కడున్న భూములు,వ్యాపారాలు, ఖనిజ సంపద మీద తప్ప ఉత్తరాంధ్రపై జగన్‌రెడ్డికి ప్రేమ లేదు. విశాఖలో రూ.40వేల కోట్ల భూములను కొట్టేశారు. రివర్స్‌పాలన వల్ల నిరుద్యోగం పెరిగి పోయింది. 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే

- (మిగతా వివరాలు 5లో)

## పేదరికం లేని సమాజమే లక్ష్యం

పేదరికం లేని సమాజాన్ని చూడాలనేది ఎన్టీఆర్ కల. అందుకే ఆనాడు ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించాడు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెట్టాడు. నేను వచ్చాక ఆడబిడ్డల కోసం డ్వాక్రా సంఘాలు తెచ్చాను. ఇప్పుడు ప్రకటించిన సూపర్-6లో భాగంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఇంట్లో ఎందరు బడికి వెళ్లే పిల్లలుంటూ అందరికీ ఏడాదికి రూ.15వేలు చొప్పున ఇస్తాం. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు ఇచ్చి ప్రజల ఇంట్లో మరలా దీపాన్ని వెలిగిస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందిస్తాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగంవచ్చే వరకూ రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. బీసీలకు రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తాం. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి ఒక డిక్లరేషన్‌ను త్వరలోనే ప్రకటిస్తాము. చెత్త పన్ను రద్దుచేస్తాం. మద్యంపై దోపిడీ అరికడతాం. ఇసుక ఉచితంగా ఇస్తాం. రైతులకు సబ్సిడీలను తిరిగి అమలుచేస్తాం.. కరెంటు బాదుడు నివారిస్తాం. పెట్రోల్ ధరలు నియంత్రించి పేదవాడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.



## అబద్ధాల్లో పీహెచ్‌డీ చేశాడు

ఉత్తరాంధ్ర ద్రోహి జగన్‌రెడ్డి. అబద్ధాలు చెప్పడంలో పీహెచ్‌డీ చేశాడు. ఉత్తరాంధ్రను ఉద్ధరిస్తామని చెప్పి నాశనం చేశాడు. ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి ద్వారా గోదావరి నీళ్ళు వంశధారకు అనుసంధానమైతే శ్రీకాకుళం జిల్లాకు నీటి ఎద్దడి ఉండదు. దీనికోసం గతంలో రూ.2వేల కోట్లు నేను మంజూరు చేస్తే ఐదేళ్లలో జగన్‌రెడ్డి చేసిన ఖర్చు రూ.5 కోట్లు మాత్రమే. ఈ జిల్లాకు చెందిన స్పీకర్‌కు, మంత్రికి సిగ్గు ఉందా? ఈ విషయమై ప్రశ్నించరా. తారక రామ తీర్థసాగర్ కోసం ఐదేళ్లలో నాడు రూ.284 కోట్లు నేను ఖర్చు చేస్తే, జగన్‌రెడ్డి ఐదేళ్ళ పాలనలో రూ.76కోట్లు ఖర్చు చేశాడు. మహేంద్రతనయ ప్రాజెక్ట్ కోసం రూ.553 కోట్లు ఖర్చు చేస్తే జగన్ రెడ్డి రూ.26 కోట్లు ఖర్చు చేశాడు. తోటపల్లి ప్రాజెక్టుకు రూ.237 కోట్లు మేము ఖర్చు చేస్తే జగన్ రెడ్డి రూ.68 కోట్లు ఖర్చు చేశాడు. వంశధార ఫేజ్-2కి రూ.420కోట్లు ఖర్చు చేస్తే జగన్‌రెడ్డి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. వంశధార-నాగావళి లింక్ కెనాల్ కోసం రూ.145కోట్లు ఖర్చుచేశాం. జగన్‌రెడ్డి ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు.2014-2019 మధ్య ప్రాజెక్ట్‌ల కోసం రూ.1,600కోట్లు నేను ఖర్చు చేస్తే జగన్‌రెడ్డి ఖర్చు చేసింది కేవలం రూ.594కోట్లు మాత్ర మే. మళ్లీ మేము అధికారంలోకి రాగానే ప్రాజెక్టులు పూర్తిచేసి ఉత్తరాంధ్ర రుణం తీర్చుకుంటామని చంద్ర బాబు అన్నారు.

# టీడీపీ - జనసేన పొత్తు సూపర్ హిట్





(4వ పేజీ తరువాయి)

భోగాపురం విమానాశ్రయం, భావనపాడు పోర్టు పూర్తయ్యేవి. భావనపాడుకి జగన్ రెండోసారి శంకుస్థాపన చేసి మూలపాడని పేరు మార్చాడు. విశాఖ నుంచి లూలూ వంటి పలు కంపెనీలు, మెట్రో ప్రాజెక్టు పారిపోయాయి. రైల్వేజోన్‌కు భూములు ఇవ్వలేదు. నేను శంకుస్థాపన చేసిన ట్రైబల్ యూనివర్సిటీని పూర్తి చేయలేకపోయారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేకపోయారు. వీటన్నిటి వల్ల ఉత్తరాంధ్రలకు ఉద్యోగాలు రాకుండా చేశారని చంద్రబాబు మండిపడ్డారు.







## మానసిక రోగి జగన్

రాష్ట్రంలో మీడియాకు కూడా స్వేచ్ఛ లేకుండా పోయింది. వాస్తవాలను చెబుతున్న వారిపై దాడులకు పాల్పడుతున్నారు. వైసీపీ సభలో నాది, పవన్ కళ్యాణ్ ఫొటోలతో కటవుట్లు పెట్టించి వాటిని కార్యకర్తలతో కొట్టించిన సైకో, మానసిక రోగి జగన్ మోహన్ రెడ్డి. మా సభలో జగన్ రెడ్డి బొమ్మ పెట్టించి కొట్టించలేమా. అది సభ్యత కాదు. మానసిక రోగులు మాత్రమే ఇలాంటి పనులు చేస్తారు. చొక్కా చేతులు మడత పెట్టమని అంటున్నాడు. జగన్‌రెడ్డీ.. మీరు చొక్కాలు మడతపెడితే మా తమ్ముళ్లు కుర్చీలు మడతపెడతారు. నీ కుర్చీ ఖాళీ అవుతుంది.మిడిసిపడితే బట్టలు విప్పించి తరిమితరిమి కొట్టే ధైర్యం మా తమ్ముళ్లకు ఉంది.ఆడబిడ్డలు వీర వని తలుగా పసుపు జెండాపట్టుకొని ఝాన్సీ లక్ష్మీబాయ్, రాణి రుద్రమదేవిలా తయారవ్వాలి. అప్పుడే రాష్ట్రాన్ని, పిల్లల భవిష్యత్తును కాపాడుకోగలం.జగన్‌రెడ్డి అర్జునుడు కాదు..పంచ భూతాలను, రాష్ట్రాన్ని మింగేసిన అక్రమార్జనుడు..జగన్‌రెడ్డి పురాణపురుషుడు కాదు.. కలియుగంలో పుట్టిన భస్మాసురుడు. పరదాలు పెట్టుకొని, పోలీసులను అడ్డుపెట్టుకొని తిరుగుతున్నాడు. పోలీసులు లేకపోతే బయటికి కూడా రాలేడు. భస్మాసురుడిని వధించడానికి మాఆడబిడ్డలు సిద్ధంగా ఉన్నారు. టీడీపీ -జనసేన కూటమికి ఓటు వేయండి. సిగ్గు లేకుండా మీరే నాస్టార్ క్యాంపెయినర్‌లని వాలంటీర్లను బతిమిలాడుకుంటున్నాడు. రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజలు జగన్‌రెడ్డి బాధితులమేనని చంద్రబాబు అన్నారు.

## దోచేస్తున్న వైసీపీ ఎమ్మెల్యేలు

మంత్రి ధర్మాన ప్రసాదరావు... ప్రసాదంలా శ్రీకాకుళాన్ని ఆరగిస్తున్నాడు.విశాఖ భూకుంభకోణంలో అయన సూత్రధారని అప్పుడే సిట్ స్పష్టంగా చెప్పింది. ఇప్పుడు ఇసుక రాంప్‌ల వ్యవహారాలను కొడుకు చేతిలో పెట్టి దోచేస్తున్నాడు. సావిత్రిపురంలో 67 ఎకరాల్లో భారీ లే అవుట్లు వేశాడు. అందులో 23ఎకరాలు ప్రభుత్వ భూములు. సెంటు పట్టాల్లో కూడా అవినీతికి పాల్పడ్డాడు. ప్రభుత్వ భూమిని బినామీ పేర్ల మీద రాయించుకొని తిరిగి ఆ భూమినే ప్రభుత్వానికి అప్పగించి కోట్లు కాజేశాడు. శ్రీకాకుళం-ఆముదాల వలస రోడ్డు గుంతలమయంగా ఉంది. ఇప్పటి వరకు 27మంది చనిపోయారు. సంపాదనపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు.

అరాచకానికి కేరాఫ్ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్... అసెంబ్లీకి రావడానికి అర్హత లేని వ్యక్తి. వ్యాపారుల నుంచి కమీషన్లు, పోర్టులో ఉద్యోగాలని డబ్బులు గుంజుతాడు. నీకంటే నీ భార్యే బెటర్ అని పొమ్మన్నాడు జగన్‌రెడ్డి. ఇన్ని అరాచకాలు చేసి అచ్చెన్నాయుడిని ఓడిస్తానంటూ దువ్వాడ పగటి కలలు కంటున్నాడు.

ఆముదాలవలసలో ప్రజల ఖర్మ కొద్దీ గెలిచి స్పీకర్ అయ్యాడు తమ్మినేని సీతారామ్. అక్రమార్జన కోసం జనంపైకి కొడుకుని, భార్యను వదిలాడు. కప్పం కట్టందే ఏ పనీ చేయడు. నాగావళి-వంశధార నుండి వచ్చే ఇసుక లారీకి రూ.6,000 వసూలు చేస్తున్నాడు. ఆయన సొంత కాలేజీ కోసం 4 ప్రైవేటు జూనియర్, డిగ్రీ కాలేజీలను మూయించాడు. రూ.4 కోట్ల విలువైన 20 సెంట్ల భూమిని బెదిరించి లాక్కున్నాడు. దాని కోసం కూన రవికుమార్ పోరాడుతున్నాడు.

పలాసలో నియోజకవర్గాన్ని అడ్డంగా మింగేస్తున్నాడు మంత్రి అప్పలరాజు. వన్‌టైమ్ ఎమ్మెల్యే... ఏది దొరికితే దానిని నమిలేస్తున్నాడు. నెమలికొండ, నల్లబొడ్లూరు కొండ, సూదికొండలను తవ్వేశాడు. మరోసారి గెలిస్తే పలాసలో కొండలే ఉండవు. అక్రమాలను ప్రశ్నించిన ఆడబిడ్డ శిరీషపై కేసులుపెట్టి వేధిస్తున్నాడు.

పాతపట్నం నియోజకవర్గానికిపట్టిన అశాంతి ఎమ్మెల్యేరెడ్డి శాంతి. వసూలు బాధ్యతలను పీఏలకు అప్పగించి అంతులేకుండా అక్రమార్జనకు పాల్పడుతోంది.

నరసన్నపేట ఎమ్మెల్యే కృష్ణదాస్... జగన్‌కు భజనదాసు. నియోజకవర్గాన్ని కుటుంబానికి పంచేశాడు. ప్రైవేటు కాలేజీని బలవంతంగా ఖాళీ చేయించి కబ్జా చేశాడు. తోటాడలో స్టోన్ క్రషర్ పేరుతో 10 ఎకరాల భూమిని కొట్టేశాడని చంద్రబాబు ధ్వజమెత్తారు.

## వేగవంతంగా వంశధార - నాగావళి నదుల అనుసంధానం

వంశధార-నాగావళి నదులను అనుసంధానం చేస్తాం. జీడిపిక్క రైతుకు గిట్టు బాటు ధర కల్పిస్తాం. పలాసలో డిఫెన్స్ కోచింగ్‌సెంటర్ ఏర్పాటుకు శ్రీకారం చుడతాం. నర్సన్నపేట పరిధిలోని బొంతు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఇక్కడి రైతుల కలైన లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తిచేస్తాం. వంశధార-బాహుదా నదులను అనుసంధానం చేసి ఆరు నియోజకవర్గాలను సస్యశ్యామలం చేస్తాం. పలాస-కాశీబుగ్గ రైల్వే ఫ్లైఓవర్‌ను పూర్తి చేస్తాం. టీడీపీ హయాంలో ఉద్దానం కిడ్నీ సమస్యకు పరిష్కారం చూపించాం. రూ.1900 కోట్లతో సురక్షిత తాగునీటి పథకానికి శ్రీకారం చుట్టాం. తొలివిడతలో భాగంగా రూ.468 కోట్లు ఖర్చు చేశాం. పలాసలో రూ.50 కోట్ల వ్యయంతో కిడ్నీ పరిశోధన కేంద్రానికి 4 ఎకరాల భూమినిచ్చాం. 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పూర్తి చేస్తాం. పలాస, ఇచ్ఛాపురం, పాలకొండలో 5 డయాలిసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. కిడ్నీ బాధితులకు రూ.2,500 పింఛను ఇచ్చిన తొలి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. ఎన్టీఆర్ సుజల పథకం కింద ఇచ్ఛాపురం, పలాసలో 167 మినీ ప్లాంట్లను ఏర్పాటు చేశాం. భావనపాడు పోర్టును పెద్ద పోర్టుగా చేసి ఉద్యోగాలు కల్పిస్తాం. విశాఖ నుంచి భావనపాడు వరకు సముద్రం పక్కన రోడ్లను నిర్మిస్తే పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటై పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. టెక్కలిలో మెడికల్ కాలేజీ నిర్మిస్తాం. బుడదిగట్ట పాలెంలో మత్స్యకారుల కోసం జెట్టీ నిర్మిస్తాం. కళింగ వైశ్యులను బీసీ-డీలుగా నేనే చేశాను. ఓబీసీలుగా గుర్తించాలని కోరుతున్నారు..ఓబీసీలుగా మార్చే బాధ్యత తనదని చంద్రబాబు హామీ ఇచ్చారు.









చైతన్యరథం

- కుప్పానికి నీళ్లంటూ జగన్ నోట అబద్ధాల వరద
- పులివెందులలో ఎండిపోతున్న పైర్లకు నీళ్లివ్వలేని సీఎం కుప్పానికి మేలు చేస్తాడా?
- 13 శాతం కాలువ పనుల పూర్తికి 5 ఏళ్లు తీసుకున్న జగన్ కుప్పాన్ని ఉద్ధరిస్తాడా?
- దేశంలో మోడల్ నియోజకవర్గమైన కుప్పంలో వైసీపీ వచ్చాక హింసా రాజకీయాలు
- ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు రాయలేని ప్రభుత్వం... సాగునీటి ప్రాజెక్టులు కడుతుందా?
- హత్యా రాజకీయలపై జగన్ మాట్లాడటమా?
- బాబాయిని చంపిందెవరో చెప్పు
- జగన్‌రెడ్డిపై మండిపడ్డ చంద్రబాబు

## టీడీపీది అభివృద్ధి ముద్ర

# వైసీపీది రక్తపు మరక

అమరావతి: కుప్పంలో అభివృద్ధి ముద్ర తెలుగు దేశానిది అయితే... వైసీపీది రక్తపు మరక అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. దేశంలోనే కుప్పం ఒక మోడల్ నియోజకవర్గం...జగన్ దాన్ని నాశనం చేయాలని చూశాడన్నారు. జగన్ సీఎం అయ్యాకే ప్రశాంతమైన కుప్పంలో హింసా రాజకీయాలు, సహజవనరుల దోపిడీ మొదలైందని మండిపడ్డారు. పులివెందులకు నీళ్లు ఇవ్వలేని జగన్ కుప్పానికి నీళ్లు తెచ్చాను అంటూ షో చేశాడని విమర్శించారు. కుప్పంకు 672కి.మీ. నుండి కృష్ణా జలాలు తానే తెచ్చినట్టు చెప్పడం జగన్ అబద్ధాలకు పరాకాష్ట అన్నారు. 13 శాతం కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తికి 5 ఏళ్లు తీసుకున్న జగన్... తానో అపర భగీరథుడిని అనేలా డైలాగ్‌లు కొడుతున్నాడన్నారు. ఎన్నికల ముందు డ్రామాలు చేస్తున్నాడని, కాలువలో చెంబుడు నీళ్లు పెట్టి ఫొటోలు దిగేందుకు పడిన ప్రయాసతో జగన్ నవ్వుల పాలు అయ్యాడని ఎద్దేశా చేశారు. కుప్పం బ్రాంచి కాలువకు టీడీపీ రూ.400 కోట్లకుపైగా ఖర్చు చేసి 87 శాతం పనులు పూర్తి చేస్తే..జగన్ రూ.30కోట్లు ఖర్చు చేసి కేవలం 10శాతం పనులు మాత్రమే పూర్తి చేశారన్నాని చంద్రబాబు చెప్పారు.



### సీమ ప్రజలే సమాధి కడతారు

రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి టీడీపీ 5ఏళ్ల పాలనలో రూ.12,500కోట్లు ఖర్చు చేయగా జగన్ ప్రభుత్వం ఇప్పటికి ఖర్చు చేసింది రూ.2వేల కోట్లు మాత్రమే అని వివరించారు. సాగునీటి రంగంపై జగన్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని హితవు పలికారు. పులివెందులకు నీళ్లివ్వలేక పంటలు ఎండబెట్టిన జగన్... కుప్పంలో నీళ్లంటూ షో చేస్తున్నాడన్నారు. సొంత జిల్లాలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే బాధితులను ఆదుకోని నువ్వు కుప్పాన్ని ఉద్ధరిస్తావా అని ప్రశ్నించారు. ఇప్పుడు రిజర్వాయర్లు కడతాను అని చెపుతున్న జగన్... 5 ఏళ్లు ఏం పొడిచాడని ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు రాయలేని జగన్... ప్రాజెక్టులు కడతాను... నీళ్లు ఇచ్చాను అంటే జనం నమ్ముతారా అని నిలదీశారు. జగన్ ప్రాజెక్టులు కట్టడం కాదు... వైసీపీ ప్రభుత్వం సాగునీటి రంగంలో చేసిన ద్రోహానికి ఆ పార్టీకి సీమ ప్రజలే సమాధి కట్టబోతున్నారన్నారు. సాగునీటి రంగంలో నాడు-నేడు జరిగిన పనులపై శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ఏ ప్రాజెక్టు పై అయినా చర్చకు టీడీపీ సిద్ధం అని సవాల్ విసిరారు. జగన్ సొంత జిల్లాలో ఇసుక మాఫియాకు అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 42 మంది ప్రాణాలు కోల్పోయారని, పింఛా ప్రాజెక్టు దెబ్బతిందన్నారు. అన్నమయ్య డ్యామ్ బాధితులకు జగన్ కనీసం ఇళ్లు కూడా కట్టించి ఇవ్వలేదని చంద్రబాబు దుయ్యబట్టారు.

### కులాల కుంపట్లతో నీచ రాజకీయాలు

బాబాయి వివేకా హత్య విషయంలో అయిదేళ్లుగా సమాధానం చెప్పలేని జగన్ హత్యా రాజకీయాల గురించి కుప్పం వెళ్లి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ-జనసేన పొత్తుతో జగన్‌రెడ్డికి వణుకు, భయం మొదలయిందని.. అందుకే కులాల కుంపట్లను రాజేసి నీచ రాజకీయాలకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. అసత్య ప్రచారాలతో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నాడని, ఉమ్మడి అభ్యర్థుల ప్రకటనపై అన్నివర్గాల నుంచి సానుకూల స్పందన వస్తోందన్నారు. దీన్ని చెడగొట్టేందుకు ఫేక్ ప్రచారం ద్వారా సోషల్ మీడియా,అనుకూల మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మించడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. జగన్ ప్రయత్నాలన్నీ పగటి కలలుగా మిగిలిపోతాయని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఒక్క రోజులోనే తెగిపోయిన ఫ్లోటింగ్ బ్రిడ్జి

- అట్టహాసంగా ప్రారంభించిన వైవీ సుబ్బారెడ్డి
- సందర్శకులు లేకపోవటంతో తప్పిన ప్రమాదం
- రెండోరోజే బ్రిడ్జి తెగిపోవడంతో వెల్లువెత్తుతున్న విమర్శలు



విశాఖపట్నం: విశాఖబీచ్‌లో ఆదివారం అట్టహాసంగా ప్రారంభించిన ఫ్లోటింగ్ బ్రిడ్జి (నీటిపై తేలే వంతెన) ఒక్కరోజులోనే కొట్టుకుపోయింది. సముద్రంలో నిర్మించిన ఈ వంతెనను వైసీపీ ఉత్తరాంధ్రరీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి అమర్‌నాథ్ రెడ్డి ప్రారంభించారు. అయితే ఒక్క రోజు కూడా గడవకుండానే ఈబ్రిడ్జి తెగిపోయింది.వంతెన చివరిభాగం సముద్రంలో కొంతదూరం కొట్టుకుపోయింది. అయితే, ఆసమయంలో బ్రిడ్జిపై ఎవరూ లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది.ఈ నేపథ్యంలో ఫ్లోటింగ్ బ్రిడ్జి వైపు ఎవరూ వెళ్లకుండా భద్రత ఏర్పాటు చేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ చేపట్టింది. జనవరి మొదటివారంలో పనులను చేపట్టి చాలా వేగంగా పూర్తిచేశారు. రూ.1.60 కోట్లతో ఈబ్రిడ్జిని నిర్మించారు. రెండో రోజే బ్రిడ్జి తెగిపోవడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాద సమయంలో అక్కడున్న సందర్శకులు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీఎం కోసం హెలికాప్టర్లు అద్దెకు తీసుకోవడాన్ని నిలుపుచేయండి

**- సీఎస్‌కు అచ్చెన్నాయుడు లేఖ**

అమరావతి: సీఎం జగన్ ఎన్నికల ప్రచారం కోసం రెండు హెలికాప్టర్‌లను ప్రభుత్వం అద్దెకు తీసుకోవడాన్ని నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.



ఈ మేరకు సోమవారం సీఎస్‌కు అచ్చెన్నాకుడు లేఖ రాశారు. ఒక్కో హెలికాప్టర్‌కు నెలకు రూ.1.92 కోట్లు చొప్పున రెండింటికి రూ.3.84 కోట్లు ఖర్చు ప్రజాధనం వృథా చేస్తున్నా రని ఆ లేఖలో పేర్కొన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో జగన్‌రెడ్డి తన పార్టీ ప్రచారం కోసం ప్రజాధనం దుర్వినియోగం చేయడం దుర్మార్గం.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎన్నికల నియమావళి అమలులోకి వస్తుంది. ఎన్నికల నియమావళిని అధికారంలో ఉన్న ఆపద్ధర్మ ప్రభుత్వం నిబద్ధతతో అమలు పరచాలి. ఎన్నికల నియమావళి ప్రకారం పార్టీ ప్రచారం కోసం హెలికాప్టర్లతో సహా ప్రభుత్వ వాహనాలు వాడరాదు. ఈ నేపథ్యంలో రెండు హెలికాప్టర్‌లను అద్దెకు తీసుకోవాలని జీవోలు జారీ చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. హెలికాప్టర్‌లు అద్దెకు తీసుకోవడం రాజకీయ లబ్ధికోసం తప్ప మరోటి కాదు. ఎన్నికల నోటిఫికేషన్ కొన్ని వారాల్లో వస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, జీపీఎఫ్, మెడికల్ బిల్లులు చెల్లించలేని ప్రభుత్వం హెలికాప్టర్లను అద్దెకు తీసుకోవడం ప్రజాభీష్టానికి వ్యతిరేకం. ఈ పరిస్థితుల్లో హెలికాప్టర్లను అద్దెకు తీసుకోవాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని నిలుపుదల చేయాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల సమస్యలు మేనిఫెస్టోలో చేర్చాలి

**చంద్రబాబుకు ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల వినతి**

ఉండవల్లి: ఏపీయూడబ్ల్యూజే (ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్) ప్రతినిధులు సోమవారం టీడీపీ అధినేత చంద్రబాబును కలిశారు. జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రాన్ని అందించి.. అందులోని అంశాలను మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్, వెల్ఫేర్ ఫండ్ పునరుద్ధరణ,విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై, మీడియా సంస్థలపై దాడులు అరికట్టడానికి మహారాష్ట్ర తరహాలో ప్రత్యేక చట్టం, వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా,నామమాత్రపు ధరకు ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డుల స్కీం వంటి సుమారు 15 అంశాలతో కూడిన మెమోరాండాన్ని అందజేశారు.గత తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన పథకాలను పునరుద్ధరించాలని కోరారు.



జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధుల సమస్యలు విన్న చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. వైసీపీ ప్రభుత్వం జర్నలిస్టులకు రద్దు చేసిన పథకాలు మళ్లీ ప్రవేశపెడతామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయూ జాతీయ కార్యదర్శి సోమ సుందర్, చావా రవి, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం ప్రజలను అవమానించిన జగన్‌రెడ్డి

- 35 ఏళ్లుగా చంద్రబాబును ఎన్నుకోవడం కుప్పం ప్రజల తప్పట
- కుప్పం బ్రాంచ్ కెనాల్ 10శాతం పనులు పూర్తి చేయడానికి ఐదేళ్లు తీసుకున్న జగన్
- ఎన్నికల ముందు కృష్ణా జలాలు అంటూ హడావిడి
- కుప్పానికి ఎంతో చేశానని అవాస్తవాలు

ఏదైనా ప్రతిష్టాత్మకమైన శాసనసభ స్థానంలో గెలవాలనుకోవడం తప్పేమీ కాదు. అయితే అందుకోసం అడ్డదారులు తొక్కడం, అబద్ధాలను ఆశ్రయించడం నిస్సందేహంగా నిందనీయం. ఏమాత్రం నైతికత లేని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సోమవారం నాడు కుప్పంలో తన నైజాన్ని మరోసారి వెల్లడించుకున్నారు.

కుప్పంకు కృష్ణాజలాలను అందజేసే కుప్పం బ్రాంచ్ కెనాల్ ప్రారంభోత్సవ సభలో 60నిముషాలపాటు ప్రతి పక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడు పట్ల తన అక్కసును వెళ్లబుచ్చుకున్నారు. ఈ సుదీర్ఘ ప్రసంగం సారమేమంటే... కుప్పం ప్రజలు పిచ్చోళ్లని, తమ మంచి, చెడు తెలియని అమాయకులని బహిరంగంగా తీర్పు నిచ్చారు ముఖ్యమంత్రి. ఈ తీర్పుకు మద్దతుగా ఆయన చేసిన ఒకే ఒక వాదన ఏమంటే... కుప్పం నియోజకవర్గ ప్రతినిధిగా గత 35 ఏళ్లలో చంద్రబాబు ఆ ప్రాంత ప్రజలకు లేశమైనా మంచి చేయలేదని, అలాంటి వ్యక్తిని ఇంత సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం వారు చేసిన మహాపాపమని.

ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆచితూచి ఓట్లేస్తారు. పర్యవసానంగా పలుచోట్ల ప్రజాప్రతినిధులు తరుచుగా మారుతుంటారు. మరలమరలా ఎన్నిక అయ్యేవారు బహు తక్కువ మంది ఉంటారు. ఆయా నియోజకవర్గ ప్రజల పూర్తి విశ్వాసం ఉంటేనే అది సాధ్యం. అట్టి విశ్వాసం తో... చంద్రబాబు కుప్పం నుంచి ఏడు సార్లు వరసగా శాసనసభకు ఎన్నికయ్యారు. కుప్పం ప్రజలకు ఎమ్మెల్యేగా,14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఏమీ చేయకపోతే అదెలా సాధ్యం? కుప్పం ప్రజలు పిచ్చివారు కనుకనే చంద్రబాబు అన్నిసార్లు గెలవగలి గారని అర్థం వచ్చేలా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం వారిని అవమానించడం కాదా?

**అసత్యాల హెూరు**

గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో కుప్పం బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టును చేపట్టి దాదాపు 90శాతం పనులు పూర్తి చేశారు. తక్కిన 10శాతం పనులు పూర్తి చేయడానికి సుదీర్ఘమైన ఐదేళ్ల సమయం తీసుకుని రేపు ఎన్నికలు అనగా... శ్రీశైలం నుంచి కృష్ణా జలాలు పూర్తిస్థాయిలో కుప్పం చేరే పరిస్థితి లేకపోయినా... హడావిడిగా ప్రారంభోత్సవం అంటూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నిన్న చంద్రబాబును దూషించడానికి 60 నిముషాల పాటు ప్రయాసపడ్డారు.

గత ఐదేళ్లుగా వివిధ ప్రభుత్వ పథకాల కింద కుప్పంలో ఎంతెంత ఖర్చు చేశారో చెబుతూ సభకు వచ్చిన వారిని విసిగించారు ముఖ్యమంత్రి. తన 57 నెలల పాలనలో వివిధపథకాల కింద కుప్పం ప్రజలకు రూ.1,400 కోట్లు నగదు బదిలీ నేరుగా చేశామని... అదేదో ఘనమని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశా రు ముఖ్యమంత్రి. అదేసభలో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.2,55,000 కోట్లు నగదు బదిలీ చేశామని తెలిపారు. దీనిప్రకారం ప్రతి నియోజకవర్గానికి రూ.1,457 కోట్లు బదిలీ చేసి ఉండాల్సింది. జగన్ చెప్పిన లెక్కల ప్రకారం కుప్పం ప్రజలకు మిగతా వారి కంటే ఇప్పటి వరకు రూ.57కోట్లు తక్కువ నగదు అం దింది. మరి... కుప్పం ప్రజలకు జగన్‌రెడ్డి ప్రత్యేకంగా ఒరగబెట్టింది ఏమిటి? ఈ లెక్కన చూసుకుంటే ప్రతి పథకంలో కుప్పానికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చేసిం దేమీ లేదని స్పష్టమౌతుంది.

కుప్పంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి 60 నిముషాల వ్యథాప్రయాస చూస్తే ఆ నియోజకవర్గ ప్రజల్లో చంద్రబాబు పట్ల ఆదరణ ఏస్థాయిలో ఉందో అన్యాపదేశంగా ఆయనే వెల్లడించారని పరిశీలకుల అభిప్రాయం.

**మంగళగిరి మంత్రం**

గత శాసనసభ ఎన్నికల్లో మంగళగిరి స్థానం నుంచి టీడీపీ అభ్యర్థి నారా లోకేష్‌ను ఓడించి వైసీపీ అభ్యర్థి ఆళ్ల రామకృష్ణారెడ్డిని గెలిపిస్తేఆయనను మంత్రిని చేస్తా నని పబ్లిక్‌గా ప్రకటించిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక తన నైజం మేరకు మాట తప్పి మడమ తిప్పిన వాస్తవాన్ని ప్రజలు గమనించారు. అదేరీతిలో... కుప్పం నుంచి రానున్న ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్సీ భరత్ ను తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించి ఆయనను గెలిపిస్తే మంత్రిని చేస్తానని మంగళగిరి మంత్రాన్నే మళ్లీ వల్లిం చారు జగన్‌రెడ్డి. అయితే... ఆరునూరు అయినా వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డి ఓటమి తథ్యమని... ఓడిపోయే వారు ఇచ్చే హామీలకు విలువ ఏముంటుందని ప్రజలు అంటున్నారు.

# చేసింది శూన్యం.. డప్పు ఘనం

## కుప్పంలో జగన్ బడాయి కబుర్లపై మండిపడ్డ దేవినేని

- కుప్పానికి నీళ్లిస్తున్నామంటూ జగన్నాటకం
- దీనికోసం రెండు జిల్లాలను ఎండగట్టారు
- నీళ్లడిగిన రైతులపై కేసులు పెట్టారు
- జగన్ హడావుడి కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమే
- చంద్రబాబు హయాంలో కుప్పం కాలువ పనులు 87 శాతం పూర్తి
- మిగిలిన 13 శాతం పూర్తిచేసేందుకు జగన్ ఆపసోపాలు

అమరావతి: కుప్పం సభలో జగన్‌రెడ్డి అబద్ధాలు, అసత్యాలతో బడాయి ప్రకటనలు చేశాదని టీడీపీ నాయకుడు, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో దేవినేని మాట్లాడుతూ జగన్ చేసిందేమీ లేకపోయినా కుప్పానికి నీళ్లు తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నాడని ధ్వజమెత్తారు. రెండు జిల్లాలను ఎండగట్టి, రైతులను ఇబ్బందులకు గురిచేసి, వారిపై కేసులు పెట్టిమరీ కొద్దిగా నీళ్లుతెచ్చి డబ్బా కొట్టుకుంటున్నాడు. 672 కి.మీ. హంద్రీ నీవా కాలువ పనులు చేశానని సిగ్గు లేకుండా జగన్ రెడ్డి ఎలా మాట్లాడతాడు? కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు చంద్రబాబు హయాంలో 87 శాతం పూర్తి చేస్తే మిగిలిన 13 శాతం పెండింగ్ పనులు చేయడానికి జగన్‌కు 57 నెలల కాలం పట్టింది. కుప్పం బ్రాంచ్ కెనాల్ మీద కేవలం రూ.30 కోట్లు పనులు చేసి డబ్బా కబుర్లు చెబుతున్నాడు. అదే టీడీపీ హయాంలో రూ.3వేల కోట్లు ఖర్చు చేసి అవుకు టన్నెల్ పనులు పూర్తి చేసి పులివెందులకు నీళ్లిస్తానన్న హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని దేవినేని గుర్తు చేశారు.

**ఎన్నికల ముందు హడావుడి**

ఎన్నికల ముందు కుప్పం నియోజవర్గానికి నీళ్లిచ్చామని హడావుడి చేసి, చంద్రబాబునాయుడుని తిట్టాలనే దురుద్దేశ్యంతో కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు చివరి వరకూ జగన్ పక్కనపెట్టాడు. కుప్పం బ్రాంచ్ కెనాల్లో మూడు లిఫ్ట్‌ల్లో రెండు లిఫ్ట్ ల పనులు టీడీపీ హయాంలో పూర్తయితే, మూడో లిఫ్ట్ పనులు చేయడానికి జగన్‌కు 57 పనులు పట్టింది.

టీడీపీ హయాంలో హంద్రీనీవా కాలువల్లో 45 టీఎంసీల నీళ్లు పారించాము. టీడీపీ హయాంలో తొలుత కర్నూలు రైతాంగానికి నీరందించాక అనంతపురం జిల్లాకు నీరిచ్చాం. కానీ నేడు జగన్ రెడ్డి 21 రోజులు ఆపసోపాలు పడి కర్నూలు, అనంతపురం జిల్లాలను ఎండగట్టి కుప్పం నియోజకవర్గానికి నీరు తెచ్చాడు. రైతులను ఇబ్బందులకు గురి చేసి, వారి మీద కేసులు పెట్టి, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నారు. ఇంత చేసినా విడుదల చేసిన ఆ కొద్దిపాటి నీళ్లు రామకుప్పం మండలం దాటి ముందుకు వెళ్లలేదు. వచ్చిన కొద్దిపాటి నీళ్లు భూమిలో ఇంకిపోయాయి. మీ మోసాలను నమ్మడానికి జనం సిద్ధంగా లేరని దేవినేని స్పష్టం చేశారు.

**జగన్ చేసిందేమీ లేదు**

5 ఏళ్ల టీడీపీ హయాంలో రూ.68,293 కోట్లు ఖర్చు చేసి 62 ప్రాజెక్టులు చేపట్టి 23 ప్రాజెక్టులు పూర్తి చేసి 32 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించాం, 7 లక్షల ఎకరాల నూతన ఆయకట్టుకు నీళ్లిచ్చాం. ఈ ఐదేళ్లలో ఇరిగేషన్ రంగానికి జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చు రూ.35,471 కోట్లు మాత్రమే. ఇందులో రూ.10,365 కోట్లు జీతభత్యాలకు, పెండింగ్ బిల్లులకు మరో రూ.3వేల కోట్లు పోతే నికరంగా ప్రాజెక్టులకు పెట్టిన ఖర్చు రూ.22,106



కోట్లు మాత్రమే. సంగం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజీలకు పేర్లు మార్చుకోవడం తప్పించి జగన్ రెడ్డి చేసింది ఏమీ లేదు. ఉత్తరాంధ్రలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేశారు. 72 శాతం పనులు పూర్తి చేస్తే జగన్ రెడ్డి పెండింగ్ పనులు పూర్తి చేయలేకపోయాడు. పట్టిసీమ పంపులకు బూజు పట్టించారు. పురుషోత్తమపట్నం ప్రాజెక్టును గాలికి వదిలేశాడని దేవినేని విమర్శించారు.

2022-23లో పట్టిసీమ పంపులు ఆడిస్తే 110 టీఎంసీల నీళ్లు వచ్చేవి. ఆ పని చేస్తే చంద్రబాబుకు పేరొస్తుందని 50 టీఎంసీలు కూడా తీసుకోలేదు. పట్టిసీమ నుంచి కృష్ణాడెల్టాకు మొత్తం 110 టీఎంసీలు గోదావరి జలాలు తెప్పించి ఉంటే, ఆ మేరకు కృష్ణాజలాల్లో ఆదా అయిన నీటిని హంద్రీనీవా కాలువల ద్వారా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు అందించేందుకు వీలయ్యేది. రాయలసీమను రత్నాల సీమను చేసేందుకు చంద్రబాబు హంద్రీనీవా పనులు పూర్తిచేస్తే, తానే చేశానని జగన్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడు. గాలేరునగరి సుజల స్రవంతి, తెలుగుగంగ పనులు గాలికి వదిలేశాడు. రాయలసీమ లిఫ్ట్ పనులు ఏమయ్యాయి? రాయలసీమ ప్రాజెక్టుల కోసం చంద్రబాబు ఐదేళ్లలో రూ. 12వేల కోట్లు ఖర్చు చేస్తే జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశాడు. జగన్ రెడ్డికి దమ్ముంటే ఇరిగేషన్ మీద శ్వేతపత్రం విడుదల చేయాలని దేవినేని డిమాండ్ చేశారు.

**తప్పుడు జీఓలు**

చిత్తూరు జిల్లాలో గణేష్‌పురంలో పాలారు నదిపై రూ.214 కోట్లతో మూడు రిజర్వాయర్లు కడతానని జగన్ తప్పుడు మాటలు చెబుతున్నాడు. పక్కరాష్ట్రం తమిళనాడు సుప్రీంకోర్టులో వేసిన కేసు గురించి జగన్ ఎప్పుడైనా పట్టించుకున్నాడా? అటవీశాఖ అనుమతుల కోసం ప్రయత్నించాడా? చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో డ్రిప్ ఇరిగేషన్, ఇజ్రాయెల్ టెక్నాలజీ, బిందు సేద్యం వంటి వాటిని సమర్థవంతంగా అమలు చేశారు. 2018లో చంద్రబాబు కుప్పం అభివృద్ధికి రూ.1400 కోట్లు విడుదల చేస్తే జగన్ రెడ్డి ఆ పనుల్నింటినీ ఆపేశాడు. ద్రవిడ విశ్వవిద్యాలయం, మెడికల్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీలో చదువుతున్న విద్యార్థులను అడిగితే తెలుస్తుంది ఎవరు అభివృద్ధి చేశారనేది. కుప్పం గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్‌రెడ్డికి లేదని ఉమా అన్నారు.

**జగన్ చరిత్ర ముగిసినట్లే**

బాబాయ్ హత్య కేసులో అవినాష్ రెడ్డిని కాపాడుతున్న జగన్ హత్యా రాజకీయాల గురించి మాట్లాడం సిగ్గుచేటు. కోర్టులు కొట్టేసిన కేసుల గురించి సీఎం హెూదాలో మాట్లాడటం హేయం. జగన్‌రెడ్డికి సీబీఐ, ఈడీ కేసుల్లో కనీసం ఆరేళ్ళ శిక్ష పడుతుంది. శిక్షాకాలం పూర్తయ్యాక 6 ఏళ్లు ఎన్నికల్లో పోటీ చేసే అర్హత జగన్ రెడ్డి కోల్పోతాడు. 2024 ఎన్నికల్లో ఓటమితో జగన్ రెడ్డి రాజకీయ చరిత్ర ముగిసిపోతుందని దేవినేని స్పష్టం చేశారు.

# కుప్పం సభలోనూ అదే తీరు ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ మూకల దాడి

చిత్తూరు:అనంతపురంజిల్లా రాప్తాడు లో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకల దాడి మరువక ముందే చిత్తూరులో మళ్లీ అలాంటి ఘట నే పురావృతమయింది. సోమవారం కుప్పంలో జరిగిన సీఎం సభలోనూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ శ్రేణులు దాష్టీకానికి పాల్పడ్డారు. చిత్తూరు ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శివ కుమార్ మీద దాడి చేశారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని ముందే గ్రహించి అప్రమత్తంగా ఉన్న శివకుమార్ అక్కడి నుంచి తప్పించుకుని పోలీసుల వద్దకు చేరుకున్నారు. అయితే తమ దగ్గరకు వచ్చిన ఓ బాధితుడికి అండగా ఉండా ల్సిన పోలీసులు... అందుకు విరుద్ధంగా ప్రవర్తించారు. పోలీసులు కూడా వైసీపీ మూకలకే సహకరించారు. శివ కెమెరా లాక్కుని అతడు తీసిన ఫొటోలను పోలీ సుల సమక్షంలోనే వైసీపీ మూకలు డిలీట్ చేసేశారు. కుప్పం నియోజక వర్గం శాంతిపురం మండలంలో సీఎం జగన్ బహిరంగసభలో ఈఘటన చోటు చేసుకుంది. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్‌పై వైసీపీ మూకల దాడి పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఓటమి భయంతో జగన్‌రెడ్డి కులాల కుంపట్లు

- తెదేపా-జనసేన కూటమి అంటే అంత భయమెందుకు జగన్‌రెడ్డి?
- రాష్ట్రం కోసం పొత్తు పెట్టుకుంటే పవన్ కళ్యాణ్‌పై దాడులెందుకు?
- చిరంజీవికి అవమానం జరిగినప్పుడు వైసీపీ కాపు నాయకులు ఏమైనారు?
- సామాజిక న్యాయమంటే జగన్‌రెడ్డి కుల పెత్తనమా?
- ముఖ్యమంత్రిని నిలదీసిన తెదేపా నేత వీరంకి గురుమూర్తి

అమరావతి, చైతన్యరథం: తెలుగుదేశం - జనసేన పొత్తు సూపర్ లాంచ్‌తో తన ఓటమి తథ్యమని గ్రహించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వివిధకులాల మధ్య చిచ్చు పెట్టే నీచ స్థాయికి దిగజారారని టీడీపీ సీనియర్ నేత వీరంకి గురుమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పన్నాగాలు, కుట్రల పట్ల అప్రమత్తతతో ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. సోమవారం నాడు తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో జగన్‌రెడ్డిలో నెలకొన్న నైరాశ్యం, తత్పరిణామాలను ఆయన వివరించారు.

గత శనివారం నాడు తెదేపా, జనసేన పార్టీలు ఒకే విడతలో భారీగా 99 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేయడంతో రెండు పార్టీలతోపాటు, రాష్ట్రవ్యాప్తంగా పూర్తి సానుకూల వాతావరణం వెల్లడికావడంతో ముఖ్యమంత్రికి నిద్రకరువై.. దుర్మార్గపు ఆలోచనలకు తెరతీశారని గురుమూర్తి అన్నారు. అన్నివర్గాల ప్రజలు తెదేపా-జనసేన పొత్తును మనస్ఫూర్తిగా ఆహ్వానించడంతో జగన్‌రెడ్డి మైండ్ బ్లాక్ అయ్యిందని, అట్టి వాతావరణాన్ని చెడగొట్టే దురుద్దేశ్యంతో ముఖ్యమంత్రి వివిధ కులాల మధ్య విబేధాలు సృష్టించడానికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.

రాష్ట్ర భవిత కోసం, ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షల మేరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పొత్తుకు సిద్ధమైతే ఆయనపై అవాకులు,చవాకులు మాట్లాడుతూ జగన్ బృందం పొత్తు విజయానికి అడ్డంకులు సృష్టించాలని ఆరాటపడుతున్నారని, ఈ కుటిల ప్రయత్నాలు తప్పక విఫలమౌతాయని గురుమూర్తి స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్‌కు అన్ని వర్గాల ప్రజల్లో మద్దతు దారులు ఉన్నప్పటికీ, ఆయనకు కులాన్ని అపాదించి కాపులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇది సహేతుకం కాదని ఆయన హెచ్చరించారు. పొత్తుతో పవన్ కళ్యాణ్‌కు, కాపులకు అన్యాయం జరిగిందని కపట ప్రేమ ఒలికిస్తున్న వైసీపీ నాయకులు పేర్ని నాని, అంబటి రాంబాబు వంటి వారు.. కాపులకు చంద్రబాబు ఇచ్చిన ఐదు శాతం రిజర్వేషన్‌ను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రద్దు చేసినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.



అగ్ర నటుడు చిరంజీవిని ఒక సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి ఎదుట చేతులు కట్టుకొని నిలబడేలా చేసినప్పుడు ఈనాయకుల నోళ్లు ఎందుకు మూతపడ్డాయని గురుమూర్తి ధ్వజమెత్తారు.

### విన్నింగ్ టీమ్-కన్నింగ్ టీమ్

తెదేపా-జనసేన కూటమి విన్నింగ్ టీమ్ అని, జగన్‌రెడ్డి బృందం కన్నింగ్ టీమ్ అని గురుమూర్తి స్పష్టం చేశారు. వైనాట్ 175అంటూ పదే పదే డాంబికాలు పలికే ముఖ్యమంత్రి ఈ కూటమి అంటే ఎందుకు అంతలా భయపడుతున్నారని ఆయన నిలదీశారు. శాండ్, ల్యాండ్, మైన్, వైన్‌లకు సంబంధించిన నిరంతర అక్రమాలు, దోపిడీ ప్రత్యక్షంగా చూసిన రాష్ట్ర ప్రజలు జగన్ పాలన అంటే భయపడుతున్నారని, అయన్ను మార్చాలనే నిర్ణయానికి ఇప్పటికే వచ్చారని గురుమూర్తి వివరించారు.

పవన్ కళ్యాణ్ ఎక్కడ నుంచి పోటీ చేస్తారో చెప్పలేని స్థాయిలో ఉన్నారని వైసీపీ వారు మాట్లాడుతున్నారని, ఇంతవరకు జగన్‌రెడ్డి ఎక్కడినుంచి పోటీ చేస్తారో చెప్పలేని స్థితిలో ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు.

### కానరాని సామాజిక న్యాయం

పదే పదే సామాజిక న్యాయం గురించి మాట్లాడే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన పాలనంతా రెడ్డమయంగా చేశారని, బడుగు బలహీన వర్గాలకు అధికారంలో ఏ మాత్రం స్థానం లేకుండా చేశారని, రాష్ట్రాన్ని మొత్తం తన కులానికి చెందిన ఐదుగురి చేతుల్లో పెట్టింది వాస్తవం కాదా అని గురుమూర్తి ప్రశ్నించారు. సలహాదారులు, ఇతర ఉన్నత నియామకాల్లో అంతా ఒక వర్గం వారినే పెట్టుకొని, దళితులపై నిరంతర దాడులు జరుగుతున్నా ఒక్కసారైనా ఖండించకపోవడం,కోడికత్తి కేసులో కోర్టులో హాజరుకాకుండా ఒక దళిత యువకుణ్ని ఐదు సంవత్సరాలు జైల్లో ఉండేలా చేయడం, రాయలసీమ మరియు నెల్లూరు,ప్రకాశం జిల్లాల్లోని 74 శాసన సభ స్థానాల్లో ఒక్కటి కూడా బలిజలకు ఇవ్వకపోవడం, రాజంపేట లోక్‌సభ స్థానాన్ని మిథున్‌రెడ్డికి ఇవ్వడం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కులపిచ్చికి తార్కాణమని గురుమూర్తి ధ్వజమెత్తారు.

# మద్యంలో లక్ష కోట్లు మింగేసిన జగన్‌రెడ్డి

- హత్యలు, అత్యాచారాలు ఆగాలంటే జగన్‌రెడ్డి పోవాలి.. చంద్రన్న రావాలి
- రాష్ట్రాన్ని కల్తీ మద్యం, గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా మార్చిన జగన్‌రెడ్డిని తరిమికొట్టాలి
- మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి ధ్వజం

అమరావతి:మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతానన్న హామీపై జగన్‌రెడ్డి మాట తప్పి మడమ తిప్పి మోసం చేశాడని, నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు హరిస్తున్నాడని టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరిలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మద్య నిషేధం హామీని విస్మరించి, నాసిరకమైన మద్యం తీసుకొచ్చి లక్ష కోట్ల రూపాయలు దోచుకున్నాడని విమర్శించారు. ఐదేళ్లలో మద్యం రేట్లు మూడుసార్లు పెంచాడు. రూ.2 లక్షల కోట్ల నాసిరకం మద్యం అమ్మి రూ.లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌లో దాచుకున్నాడు. జగన్ ఐదేళ్ల పాలనలో కల్తీ మద్యం కారణంగా 35 లక్షల మంది కిడ్నీ, లివర్ సమస్యలతో ఆస్పత్రుల పాలయ్యారు. అందులో 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వారి భార్యల మాంగల్యాలు తెగిపోవడానికి జగన్‌రెడ్డే కారణం. మరోవైపు మద్యం మత్తులో రాష్ట్ర యువతను నాశనం చేశాడు. అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయని రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు.



### డిజిటల్ పేమెంట్లు ఎందుకు లేవు

రోడ్ల పక్కన కూరగాయల దుకాణాల్లో, పానీపూరీ బండ్లవద్ద కూడాడిజిటల్ పేమెంట్లు ఉన్నాయి.కానీ, జగన్‌రెడ్డి మద్యం షాపుల్లో కేవలం నగదు మాత్రమే చెల్లించాల్సిన పరిస్థితి ఎందుకుఉందో ప్రజలు ఆలోచించాలి.డిజిటల్ పేమెంట్లయితే మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తం సొమ్ము లెక్కల్లోకి వస్తుంది. అందుకే కేవలం నగదు చెల్లింపుల ద్వారానే మద్యం అమ్మకాలు సాగిస్తూ దోపిడీ చేస్తున్నారు. మద్యం అక్రమ వ్యాపారం మొత్తం జగన్‌రెడ్డి, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి ద్వారానే జరుగుతోంది. రాష్ట్రంలో మద్యం మాఫియా కి ఈముగ్గురే బాధ్యత వహించాలి. మద్యంపై ఆదాయాన్ని 25 సంవత్సరాలకు తాకట్టుపెట్టి జగన్ రెడ్డి రూ.40వేల కోట్లు అప్పు తెచ్చాడు. మందుబాబుల్ని తాకట్టు పెట్టిన నీచపాలన జగన్ రెడ్డికే సాధ్యమైంది. జగన్ పాలనలో గంజాయి, డ్రగ్స్ మాఫియా రాష్ట్ర మంతటా విస్తరించి యువత జీవితాలను నాశనం చేస్తోంది. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడ్డా దాని మూలాలు ఏపీలోనే ఉంటున్నాయి. గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యం ప్రభావంతో మహిళలపై అత్యా చారాలు తారస్థాయికి చేరాయి. రాష్ట్రంలో నాలుగు లక్షల బెల్టుషాపులు,మొబైల్ షాపులు పెట్టి ప్రజల రక్తమాంసాలతో వైసీపీ నాయకులు వ్యాపారం చేస్తున్నారు. హత్యలు, అత్యాచారాలు తగ్గాలంటే జగన్‌రెడ్డి పోవాలి. చంద్రబాబు రావాలి.మహిళల మాంగల్యాలు నిలబడాలంటే..చంద్రబాబు రావాలి. ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్న జగన్‌రెడ్డి లాంటి నియంతను రాష్ట్రం నుండి తరిమికొట్టినప్పుడే అభివృద్ధి సాకారమవుతుందని రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

# త్వరలో టీడీపీలో చేరతా: లావు

పల్నాడు:త్వరలో టీడీపీలో చేరనున్నట్లు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు స్పష్టం చేశారు. ఈ మధ్యే వైసీపీకి రాజీనామాకు చేసిన లావు, తిరిగి ఈ పార్టీలోకి వస్తారని ప్రచారం సాగింది.అయితే అవన్నీపుకార్లేనని కొట్టి పారేసిన ఆయన.. తన రాజకీయ పయ నంపై స్పష్టతఇచ్చారు.మళ్లీ వైసీపీలోచేరే ఉద్దేశమేలేదని.. త్వరలోనే టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నట్లు తెలిపారు.ఈ మేరకు నరసరావుపేట పార్లమెంట్ నియోజక వర్గ ప్రజలకు ఆయన ఒకలేఖ రాశారు. ఐదేళ్లుగా ప్రజలు తనపై చూపించిన ప్రేమ,అభిమానం మరువలేనన్నారు.తన తదుపరి రాజకీయ కార్యాచరణ గురించి అందరూ అడుగుతున్నారన్నారు. పల్నా డు జిల్లా అభివృద్ధి కోసం మళ్లీ తాను ఎన్నికల్లో పోటీ చేయబోతున్నానన్నారు. త్వరలో అధినేత చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నానని లావు శ్రీకృష్ణ దేవరాయలు క్లారిటీ ఇచ్చారు. 'నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా మళ్లీ మీ ముందుకు వస్తున్నా'నని తెలిపారు. గత ఐదేళ్లలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని పల్నాడు అభివృద్ధికి కృషిచేశానని శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. మరోసారి అవకాశం ఇస్తే అభివృద్ధిని మరింత ముందు కు తీసుకెళతానన్నారు. వరికపూడిశెల ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి పల్నాడు ప్రజల చిరకాలకోరిక నెరవేరుస్తానని శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు.



# సంపద సృష్టితో సంక్షేమం చేశారట!

## మరి అంత అప్పులెందుకు చేశారు జగన్‌రెడ్డి?

అమరావతి, చైతన్యరథం: నైరాశ్యంలో ఉన్నవారికి విచక్షణ ఉండదంటారు. ఓటమి అంచులో కొట్టుమిట్టాడుతున్న వారికి అబద్ధాలు, నిజాలు ఒకేలా కనపడతాయి. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బృందం ప్రస్తుతం ఈస్థితిలో కొట్టుమిట్టాడుతోంది.ఈ దుస్థితిలో జగన్‌రెడ్డికి తనఅవినీతి అక్రమమానస పుత్రిక 'సాక్షి', కొంత మంది మేధావులు ప్రధాన అండగా ఉంటున్నారు. వారంతట వారే రౌండ్‌టేబుల్స్ పేరిట సమా వేశాలు పెట్టుకొని జగన్ పాలన ఆహా ఓహో అంటూ తీర్మానాలు చేస్తారు. ఆ సమావేశాల వెనుక ఉండి నడిపించే 'సాక్షి' ఆ అస త్యాలను ప్రచారంలో పెడుతుంది. ఇలాంటి ఒక కథనం 'సాక్షి' సోమవారం సంచికలో ప్రచురణ అయ్యింది.

ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో 'జగన్ పాలన-జర్నలిస్టుల స్పందన' పేరిట విజయవాడలో ఆదివారం నాడు జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో సామా జిక విశ్లేషకులు, పాత్రికేయులు పాల్గొన్నారట.ఈ మేధావులు చెప్పిందేమంటే... గత ఐదేళ్లలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) తెలుగుదేశం హయాంలో రూ.8.72 లక్షల కోట్లు ఉండగా 2023-24నాటికి రూ.14 లక్షల కోట్లకు చేరిందట. అంటే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తడఖా వలన రూ.5.27 లక్షల కోట్ల ఎదుగుదల. ఇంత భారీ స్థాయి లో సంపద సృష్టి జరిగింది కనుకనే ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి రూ.3 లక్షల కోట్ల నగదు బదిలీ చేయగలిగారని సదరు మేధావులు, విశ్లేషకులు తీర్మానించారని 'సాక్షి' ప్రజలకు నమ్మచూపింది.

అంత భారీ స్థాయిలో సంపద సృష్టి జరిగితే, ఆ మేరకు జగన్ ప్రభుత్వ ఆదాయం పెరిగితే రాష్ట్రం అప్పు దాదాపు రూ.12 లక్షల కోట్లకు ఎందుకు చేరిందో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కానీ, ఎటువంటి మనసాక్షి లేని 'సాక్షి' గానీ ప్రజలకు వివరించాలి.

# చంద్రబాబును తిట్టాలని జగన్ చెప్పారు..

## వైసీపీలో ఉండలేకే టీడీపీలో చేరుతున్నా

**- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



మైలవరం: మరో రెండు రోజుల్లో తాను టీడీపీలో చేరతానని ఎన్టీఆర్ జిల్లా మైలవరం వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకుంటానని చెప్పారు. మైలవరం నియోజకవర్గంలోని కార్యకర్తలతో కలిసి చంద్రబాబు వద్దకు వెళ్తానని తెలిపారు. టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమతో తనకు వ్యక్తిగత ద్వేషాలు లేవని... పార్టీ హైకమాండ్ సమక్షంలో ఇద్దరం కలిసి అన్నీ మాట్లాడుకుంటామని కృష్ణప్రసాద్ చెప్పారు. ఇదే సమయంలో సీఎం జగన్ పై విమర్శలు గుప్పించారు. చంద్రబాబు, నారా లోకేశ్ లను వ్యక్తిగతంగా తిట్టాలని జగన్ చెప్పారని అన్నారు. మైలవరం టికెట్ ఇస్తామని చెపుతూనే వారిని తిట్టాలన్నారని చెప్పారు. వైసీపీలో ఉండలేకే టీడీపీలో చేరుతున్నానని తెలిపారు. విపక్ష నేతలను తిట్టే వారికే వైసీపీలో టికెట్లు ఇస్తారని దుయ్యబట్టారు.

చైతన్యరథం

# విజయ శంఖారావం!

ఎన్నికలు దగ్గర పడేకొద్దీ అన్ని రాజకీయ పక్షాలు ఎన్నికలకు సన్నద్ధం కావడంతో రాజకీయ వాతావరణం బాగా వేడెక్కింది. అన్నిపక్షాలు తమ అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రచారంలో తెలుగు దేశంపార్టీ ముందంజలో ఉంది. రా.. కదలిరా అంటూ ఒకవైపు చంద్రబాబునాయుడు, మరోవైపు యువగళం, శంఖారావం పేరుతో నారా లోకేష్ విస్తృతంగా పర్యటిస్తున్నారు. సైకో పాలనపై నారా లోకేష్ సమర శంఖారావాన్ని పూరించారు. సహజ వనరులను దోపిడీ చేస్తున్న అధికారపార్టీ నాయకులపై అలుపెరుగని పోరాటం చేశారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులపై ప్రభుత్వం సాగించిన దమన కాండను ధీటుగా ఎదుర్కొని నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులపై గళమెత్తారు.

ప్రజాస్వామ్యంలో పాటించవలసిన కనీస సూత్రాలను, రాజ్యాంగబద్ధ పాలనను విస్మరించించి జగన్‌రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారు. గత ఐదేళ్ల అభివృద్ధి పథంలో దూసుకుపోయిన ఆంధ్రప్రదేశ్.. జగన్ అసమర్ధ పాలనలో 30ఏళ్ళు వెనక్కి నెట్టబడింది. ఈ విపత్కర పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ ను కాపాడుకొనేందుకు ప్రజలను కార్యోన్ముఖులను చేసేందుకు యువగళం పేరుతో 226 రోజుల పాటు 3,132 కి.మీ.లు సుదీర్ఘ పాదయాత్ర చేసి సుమారు కోటిన్నరమందిని ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిసి వివిధ వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. తిరోగమన బాటపట్టిన ఆంధ్రప్రదేశ్ ను పురోగమన బాట పట్టించడం కోసం, ప్రజలను సుసంపన్నంగా ఉంచడం కోసం లోకేష్ నడుం బిగించారు. ఆగమైన ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకోవడం కోసం ప్రజలను కార్యోన్ముఖులను చేసేందుకు నారా లోకేష్ ఐదేళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారు.

ఉత్తరాంధ్ర వేదికగా నారా లోకేశ్ పూరించిన శంఖారావం సభల్లో జగన్‌రెడ్డి అయిదేళ్ళ పాలనా వైఫల్యాలు, అవినీతి, భూకుంభకోణాలను వెలుగెత్తి చాటారు. ఉత్తరాంధ్రలో చేసిన అభివృద్ధి ఏమిటి? ఎన్ని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ఎన్ని ఎకరాలకు అదనంగా సాగు నీరు అందించారు? ఎన్ని పరిశ్రమలు తెచ్చి యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు అంటూ సీయం జగన్‌రెడ్డిని నిలదీశారు. ఉత్తరాంధ్రలో ఉత్సాహంగా సాగిన లోకేష్ శంఖారావం సభలుపార్టీ శ్రేణుల్లో మంచి జోష్‌ను నింపాయి. బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ సఫలీకృతులయ్యారు. శంఖారావం పార్టీ శ్రేణులని చైతన్యం చేయడమే కాకుండా.. స్థానిక సమస్యలు తెలుసుకోవడానికి, జగన్‌రెడ్డి అరాచక పాలనను ప్రజలకు వివరించడానికి ఉపయోగపడ్డాయి. శంఖారావం బహిరంగ సభలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

పౌరుషాలకు, పోరాటాలకు ఉత్తరాంధ్ర పెట్టింది పేరు. అలాంటి ప్రాంతంలో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ జరగకుండా అడ్డుకుంటామని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే స్టీల్ ప్లాంట్ కొనుగోలు చేస్తుందని చెప్పి కార్మికులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్ కు ధీటుగా విశాఖను తీర్చిదిద్దుతామని, పరిశ్రమలను తీసుకువచ్చి ఆర్థిక రాజధానిగా మారుస్తామని హామీ ఇచ్చారు. 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సుజల స్రవంతిని అధికారంలోకి రాగానే పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. రామతీర్థం సాగర్, తోటపల్లి కాలువల ఆధునీకరణ పనులు చేపడతామన్నారు. చంద్రబాబు హయాంలో విశాఖను ఉద్యోగ, ఉపాధి రాజధానిగా మారిస్తే జగన్ గంజాయి రాజధానిగా మార్చారని, విశాఖ ఎంపీ కుటుంబం కిడ్నాప్ దగ్గర నుంచి ఇటీవల ఎమ్మార్వో



రమణయ్య హత్య వరకు, ఆ ప్రాంతంలో జరుగుతున్న భూ కుంభకోణాలు తదితర అంశాలను ప్రజలకు వివరిస్తూ జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కడిగి పారేశారు. ఐదేళ్ల పాలనలో ఫ్యాన్ కు ఉరేసుకుని 35వేల మంది చనిపోయారని, అందుకే ఫ్యాన్ రెక్కలు విరిచి బంగాళాఖాతంలో వేయాలని పిలుపునిచ్చారు.

నవరత్నాల పేరుతో నవమోసాలు చేశారని, జలయజ్ఞం పేరుచెప్పి తట్టమట్టీ కూడా వేయలేదని, సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుచేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని దుమ్మెత్తి పోశారు. ఉత్తరాంధ్రలో 10రోజుల పాటు చేపట్టిన శంఖారావం యాత్ర విజయవంతంగా పూర్తైంది. ఆ ప్రాంతంలో నిర్వహించిన సభలు, సమావేశాల్లో ఆయన పూరించిన విప్లవశంఖారావం ప్రత్యర్థుల గుండెల్లో ప్రకంపనలు సృష్టించింది. సూటిగా, స్పష్టంగా, దిక్కులు పిక్కటిల్లేలా ఆయనచేసిన ప్రసంగాలు ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని నింపాయి. రోజుకు 3 నియోజకవర్గాల చొప్పున 31 నియోజకవర్గాల్లోని కార్యకర్తలను అదిలిస్తూ, కదిలిస్తూ వారిలోని అభద్రతాభావం పోగొడుతూ మానసిక స్థైర్యాన్ని నింపారు. ప్రతిచోట జనం భారీగా తరలివచ్చారు.

తెలుగుదేశం పార్టీ చేపట్టిన అనేక కార్యక్రమాలకు భిన్నంగా యువగళం పాదయాత్ర, శంఖారావం సభలకు అనూహ్యమైన స్పందన వచ్చింది. రేపు రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ఈ రెండు కార్యక్రమాలు కీలక మలుపు కాబోతున్నాయి. స్థానిక నాయకులు, కార్యకర్తలతో మమేకం అవుతూ, వారు చెప్పే స్థానిక సమస్యలను శ్రద్ధగా వింటూ వారికి భరోసా ఇచ్చారు. జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా ఆయనతో కలిసి ఈ యాత్రలో చివరివరకు పాల్గొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో అధికార పార్టీ శాసనసభ్యులు చేస్తున్న అవినీతి, అక్రమాలపై ఆధారాలతో సహా చూపిస్తూ ఆయన చేసిన ప్రసంగాలకు పెద్దఎత్తున స్పందన వచ్చింది.

ఏది ఏమైనా లోకేష్ సమర్థ నాయకుడిగా ఎదగడానికి యువగళం, శంఖారావం కార్యక్రమాలు వేదికగా నిలిచాయి. ఈ సుదీర్ఘ యాత్రలో లోకేశ్ తనను తాను ప్రజల మనిషిగా నిరూపించుకొన్నారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అనేక అడ్డంకులు సృష్టించినా, సవాళ్లు విసిరినా వాటిని దాటుకుంటూ ఈ రెండు యాత్రలను విజయవంతం చేశారు. సంకల్పం గొప్పది అయితే గడ్డి పరక కూడా గడ్డ పార అవుతుంది. ఆ విధంగానే బలమైన నిర్ణయం దృఢమైన ఆశయాన్ని నెరవేరుస్తుంది. రాబోయే ఎన్నికల్లో యువగళం, శంఖారావం యాత్రలు గెలుపు తీరాలకు చేరుస్తాయని ప్రజలు ప్రగాఢంగా నమ్ముతున్నారు.

*- మన్నవ సుబ్బారావు*

# గోముఖ వ్యాఘ్రం జగన్‌ను జనం నమ్మరు!

తడబడకుండా గంటకు లక్ష అబద్ధాలు ఆడగలడు సీఎం జగన్మోహన్‌రెడ్డి. ప్రజల నెత్తిన నిలబడి మీ సేవకుడినని, ప్రజల ఇల్లు గుల్ల చేస్తూ నేనే దీన జన భాంధవుడినని ప్రజలను నమ్మించాలని చూస్తున్నారు. కానీ కసాయి జగన్ వెంట జనం నడవరు. దుష్ట, దుర్మార్గపు, రాక్షస పరిపాలన ప్రజలు కోరుకోవడం లేదు. వంద తప్పులు చేసిన వాడినైనా నమ్ముతారేమో. కానీ ఒక్క చాన్సు అని మోసం చేసిన వాడిని ఎలా నమ్ముతారు? వంద తప్పులు చేసిన వారు అయినా మారతారేమో కానీ మోసం చేసే, అబద్ధాలు చెప్పే బుద్ధి వున్న వారు నిరంతరం మోసం చేస్తూనే ఉంటారు.

అసలు ముఖ్యమంత్రి పదవికి జగన్మోహన్‌రెడ్డి యోగ్యుడు కాదని, అయన తత్వం తెలియక తప్పు చేశామని, మరోసారి అటువంటి తప్పు చెయ్యమంటున్నారు. పిచ్చోడి చేతికి రాయి ఇస్తే ఆ రాయిని ఎవరి పైకి విసురుతాడో తెలియదు. ఆ చందంగానే జగన్‌రెడ్డికి ప్రజలు ఇచ్చిన అధికారం పిచ్చోడి చేతిలో రాయి అయిందని, అయన నిజస్వరూపం తెలుసుకోకుండా కారాగారంలో ఉండాల్సిన వ్యక్తిని అధికార పీఠం ఎక్కించి ఆంధ్రప్రదేశ్ ఆగం కావడానికి కారణం అయ్యామని ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారు. బటన్ నొక్కుడు బహిరంగ సభల్లో మీ బిడ్డ,మీ బిడ్డను అంటూ సంభోదిస్తూ సంగనాచి మాటలు వింటున్న ప్రజలు సిగ్గుపడుతున్నారు. మాట తప్పను, మడెమ తిప్పను, విశ్వసనీయత, నిజాయితీ అంటూ వేసే వల్లే వెతలను ప్రజలు విశ్వసించడం లేదు. చిత్త శుద్ధి లేని నేతకు ఓటుతో గుణపాటం చెప్పేందుకు సిద్ధమైయ్యారు ప్రజలు.

సిద్ధం సభలకు వేల బస్సులు మళ్లించి, సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని జనాన్ని బెదిరించి సభలకు బలవంతంగా లాక్కెళ్ళి అది మహా ప్రభంజనం అయినట్లు బిల్డప్ ఇస్తున్నారు. నలుగురితో జెండాలు ఊపించి జనం గుండెల్లో జగన్ అంటూ డప్పు కొట్టు కొంటున్నారు. ఒక పక్కన జనం నన్ను చూసి



ఓటేస్తారు.రూ 2.55 లక్షల పంచిపెట్టిన జనోద్ధారకుడిని నేనే అని ఊదరగొడుతున్న జగన్‌రెడ్డి మరోపక్క ఎక్కడ ఎమ్మెల్యేను అక్కడ పోటీ చెయ్యనివ్వకుండా ఇక్కడివారిని, అక్కడికి, అక్కడి వారిని ఇక్కడికి ఎందుకు మారుస్తున్నారు? కొందరికి టిక్కెట్లు ఎందుకు నిరాకరిస్తున్నారు అంటే సమాధానం లేదు. దీనిని బట్టి జనం జగన్ కి ఓటేసే సీను లేదని అర్థం అవుతుంది. అడ్డంగా అడ్డగోలు హామీలిచ్చి ఒక్క చాన్సు అని ప్రజల్ని మాయ చేశారు. నమ్మి ఓట్లేసిన జనాలకు నరకం చూపారు. నేడు జగన్ పాలనలో చెల్లెళ్ళతో సహా సకల జనులు భాధితులుగా మిగిలిపోయారు.

జగన్ చేసిన శుష్కవాగ్దానాలను ప్రజలు నమ్మి జగన్ నెత్తిన పెట్టుకొన్నారు. ఆ నమ్మకమే రాష్ట్ర భవిష్యత్ బీటలు వార్చింది.అధికారంలోకి వచ్చింది మొదలు దోపిడీకి ప్రణాళికలు వేశారు తప్ప అభివృద్ధికి ప్రణాళికలు వేయలేదు. దీంతో అన్ని రంగాలు తిరోగమనం బాటపట్టాయి. అన్ని రంగాలు కుప్పకూలిపోయ్యాయి, అన్ని వ్యవస్థలను ముంచేశారు. ఇచ్చేది గోరంత,గుంజుకొన్నది కొండంత. అప్పులెనిదే పూట గడవదు,రాష్ట్ర భవిష్యత్ తాకట్టు పెట్టారు. అయినా ప్రజలను ఉద్ధరిస్తున్నట్లు వేలకోట్లు ప్రజాధనం ఖర్చుపెట్టి ప్రకటనలు ఇస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నారు. వ్యవసాయం, నీటి పారుదల రంగం, రోడ్లు, విద్యుత్, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు అన్ని రంగాలు నేలమట్టం అయ్యాయి. ప్రజారోగ్యం, విద్య గాలిలో దీపం అయ్యాయి. ఫీజు రీయంబర్స్ మెంట్, విద్యార్థుల సంక్షేమం, ద్కైవాదీనం. జగన్ పరి పాలనపై వారు ఎంత ఘనంగా చెప్పుకున్నా వాస్తవాలను ఎవరు కప్పిపుచ్చలేరు. ధరలు పెరిగి బ్రతుకు భారమ్కె మధ్య తరగతి వారు పేదలు గాను, పేదలు నిరుపేదలుగాను మారారు. జగన్ పాలనలో రాష్ట్రం వేగంగా వెనక్కి పరుగెడుతుంది.రివర్స్ చెయ్యని పనిలేదు, పథకం లేదు. అభివృద్దిని,వెల్ఫేర్ ను రివర్స్ చేశారు. ఇక ప్రజలకు జగన్ ను రివర్స్ చేయడమే మిగిలింది.

కుప్పానికి కృష్ణా జలాలు ఇచ్చామని చెప్పుకోవడానికి కుప్పం సభలో పచ్చి అబద్ధాలు చెప్పారు జగన్‌రెడ్డి. 2019 ఎన్నికల నాటికి దాదాపు 90 శాతం పనులు పూర్తి అయ్యాయి. కుప్పం నియోజక వర్గానికి పక్కనే వున్న వి.కోట మండలం కృష్ణాపురం వరకు నీళ్లు తెచ్చారు చంద్రబాబు. కేవలం 2.20 కి.మీ. కాలువ 103 స్ట్రక్చర్లు,1,43 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పని,22 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్, కొంతమేర పంప్ హౌస్ నిర్మాణమే మిగిలింది. వీటిని పూర్తి చేసేందుకు జగన్ ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టింది. కుప్పానికి నీళ్లిచ్చామని గొప్పలు చెప్పేందుకు ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాల్లో రైతులను నీళ్లను వాడుకోనివ్వకుండా చేసి పంటలను ఎండ బెట్టి ఎన్నికలు వస్తున్నాయని కుప్పానికి నీళ్లు ఇచ్చామని చెప్పుకొనేందుకు పచ్చి అబద్దాలు ఆడారు జగన్‌రెడ్డి..

ఇకనైనా ప్రజలు కూడా నిస్సహంగా నిలబడి చూడకండి. కసాయి వాడి వెంట నడిచినట్లు నడవకండి. జగన్ అధికారంలోకి రావడానికి సహకరించిన వారందరు భాధితులుగా మిగిలారు. ప్రజలపై మోయలేని పన్నులు భారాలు మోపి, ధరలు పెంచి ప్రజల నడ్డివిరిచారు. అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసారు. అప్రజాస్వామిక పరిపాలనతో చట్టాలను కాలరాసి ఇష్టానుసారం నిరంకుశ పాలన సాగించారు. దేశంలో ఎక్కడా మూడు రాజధానుల ప్రతిపాదనలేదు, విద్యావిధానంలో ఏకపక్ష నిర్ణయాలు ప్రాథమిక విద్యనుంచే నిర్బంధ ఆగ్ల భాష ప్రవేశ పెట్టడం, ఎయిడెడ్ విద్యావ్యవస్థను రద్దు చేయడం, రైతుల వ్యవసాయ విద్యుత్తు మోటార్లకు మీటర్లు పెట్టడం, ఆస్తిపన్ను, చెత్తపన్ను, పేదల నుండి బలవంతంగా ఓటీఎస్ వసూళ్లు, ప్రతిపక్షాలపై అక్రమకేసులు పెట్టి వేధించడం, వ్యక్తిగత ఆస్తులు ధ్వంసం, దాడులు చెయ్యడం, గత ప్రభుత్వం అభివృద్ధి ఆనవాళ్లు కూల్చి వెయ్యడం వంటి ప్రజా వ్యతిరేక చర్యలతో పాలన సాగించారు.

అంతర్జాతీయ సమావేశాలు నిర్వహించేందుకు అనువుగా ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను రాత్రికి,రాత్రి కూల్చి వేసారు. పోలీస్ స్టేషన్లలో దళితులకు శిరోముండనాలు, మైనార్టీల పై దాడులు చేసారు.రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ఉద్యమం చేస్తున్న రైతులపై దమనకాండ సాగించారు. ఇసుక,సహజ వనరులు కొల్లగొట్టారు.అనేక కపట విన్యాసాలు చేసి.కల్ల బొల్లి కబుర్లు ఎన్నో చెప్పి అధికారంలోకి వచ్చి రాష్ట్రానికి జగన్ చేసిన ద్రోహం వర్ణించలేది.జగన్ దుష్పరిపాలన,దుర్విధానాలతో నవ్యా%శీ%ధ్ర ఎవరు బాగుచెయ్యలేనంతగా నాశనం అయింది.రాష్ట్ర ప్రజలు ఎన్నికల తుఫాను కొరకు ఎదురు చూస్తున్నారు.కావునా జగన్ ఎన్ని మాయలు చేసినా ,కుట్రలు,కుతంత్రాలు పన్నినా జగన్ గోముఖ వ్యాఘ్రాన్ని జనం నమ్మరు.

*- నీరుకొండ ప్రసాద్*

చైతన్యరథం

## టూకీగా..

### జగన్ పర్యటనతో జనం అవస్థలు

చిత్తూరు: సీఎం జగన్ కుప్పం నియోజకవర్గ పర్యటనతో ప్రజలు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చింది. శాంతిపురం మండలం గుండుశెట్టిపల్లి దగ్గర సీఎం జగన్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సీఎం పర్యటనతో పలమనేరు -కుప్పం హైవే రోడ్డును పోలీసులు బ్లాక్ చేసి, గ్రామాల మీదుగా ట్రాఫిక్ మళ్లించారు. కిలోమీటర్ల మేర దూరం పెరగటంతో పాటు, ఇరుకురోడ్లపై వెళ్లాల్సి రావటంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. సీఎం సభకు జనాలను తరలించేందుకు ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోల నుంచి ఆర్టీసీ బస్సులను మళ్లించటంతో బస్సులు అందుబాటులేక సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్కూల్ బస్సులను కూడా సీఎం సభకు కేటాయించి పాఠశాలలకు సెలవు ప్రకటించారు. 0 కిలోమీటర్ల దూరానికి రెండు హెలిప్యాడ్‌లు ఏర్పాటు చేయటం విమర్శలకు తావిచ్చింది. ఇందుకోసం రూ.2 కోట్ల ప్రజాధనం ఖర్చు చేశారు.

### జగన్‌కి నిరసన సెగ

చిత్తూరు: కుప్పం పర్యటనలో సీఎం జగన్‌కి నిరసన సెగ తగిలింది. రైతులు గో బ్యాక్ సీఎం అంటూ నినాదాలు చేశారు. జగన్‌ను నమ్మబోమని రైతులు నినాదాలు చేశారు. కుప్పంను అభివృద్ధి చేసిందే చంద్రబాబు, ఆయనను నమ్మే హంద్రీనీవా ప్రాజెక్ట్ కు భూములిచ్చాం, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును భారీ మెజార్టీతో గెలిపిస్తాం, టీడీపీ హయాంలోనే హంద్రీనీవా ప్రాజెక్ట్ లో నీళ్లు చూశామని రైతులు స్పష్టం చేశారు.

### జగన్‌వి బూటకపు మాటలు: అమర్‌నాథ్‌రెడ్డి

చిత్తూరు: కుప్పంకు హంద్రీనీవా నీళ్లు తెస్తున్నామంటూ సీఎం జగన్ బూటకపు మాటలు చెబుతున్నారని టీడీపీ నాయకుడు, మాజీమంత్రి అమర్‌నాథ్‌రెడ్డి మండిపడ్డారు. టీడీపీ హయాంలోనే 430 కిలోమీటర్లు కాలువ తవ్వి నీళ్లు తీసుకొచ్చామన్నారు. ఈ ఐదేళ్లలో జగన్ 30 కి.మీ. కూడా కాలువలు తవ్వలేదు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు వైసీపీ జిమ్మిక్కులు చేస్తోందన్నారు. జగన్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు.

### వేదవ్యాస్‌ను కలిసిన కాగిత

పెడన: టీడీపీ తొలిజాబితాలో కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించిన కాగిత కృష్ణప్రసాద్ సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్‌ను ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. టీడీపీ నుంచి పెడన టిక్కెట్ ఆశించిన వేదవ్యాస్, కృష్ణప్రసాద్‌ను అక్కడ అభ్యర్థిగా ప్రకటించటంతో అసంతృప్తికి లోనయ్యారు. ఈ నేపథ్యంలో కృష్ణప్రసాద్ స్వయంగా వేదవ్యాస్ ఇంటికి వెళ్లి తనకు సహకరించాలని కోరారు. చంద్రబాబు అందరికీ న్యాయం చేస్తారని నచ్చచెప్పారు. కృష్ణప్రసాద్ అభ్యర్థనకు వేదవ్యాస్ సానుకూలంగా స్పందించారు. జాగ్రత్తగా పని చేసుకోవాలంటూ కృష్ణప్రసాద్‌కు కొన్ని సూచనలు చేశారు.

### ఐటీడీఏలను ప్రశ్నార్థకం చేసిన జగన్‌రెడ్డి

సీతంపేట: గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్నత శిఖ రాలకు చేరుకున్న ఆదివాసీలు ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర అన్యాయానికి గురవు తున్నారని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ పేర్కొ న్నారు. మన్యం జిల్లా సీతంపేటలో తెలుగు దేశం పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బిడ్డిక చంద్రరావు, అరకు పార్లమెంట్ కార్య నిర్వాహన కార్యదర్శి సవర మాలయ్య, ఆదివాసీ సేన ఉపాధ్యక్షులు బిడ్డిక ఉమామహేశ్వర రావుల ఆధ్వర్యంలో సోమవారం గిరిజన సమావేశం నిర్వహించారు. సమావేశంలో నరహరి వరప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా గిరిజనులు ఆయనకు వినతి పత్రం సమర్పించారు.

## బెంగళూరులో నివసిస్తున్న కనిగిరి నియోజకవర్గ ప్రజలతో

# 'ఉగ్ర' ఆత్మీయ సమావేశం



బెంగళూర్: బెంగళూర్‌లో నివసిస్తున్న కనిగిరి నియోజకవర్గ ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు టీడీపీ ఫోరం ఫౌండర్ కనకమేడల వీర గారితో పాటు టీడీపీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ఉన్న మన నియోజకవర్గ సభ్యులకు ఓటు వెరిఫికేషన్ లేదా కొత్త ఓటు చేర్పే ప్రక్రియలో కానీ, ఇంకా ఎటువంటి పార్టీ కార్యకలాపాల సహాయ సహకారాలు కావాలన్నా బెంగళూర్ టీడీపీ ఫోరం వాళ్ళని అడగాలని అన్నారు. వాళ్ళు నిస్వార్ధంగా తమ లాంటి నాయకులు గెలుపే



లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయటానికి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి సభ్యులు మనకు ఉండటం నిజంగా తెలుగుదేశంపార్టీకి మరియు తన లాంటి నాయకులకు చాలా అవసరం అని కొనియాడారు. సైకో ప్రభుత్వానికి ప్రచార ఆర్భాటమే తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టవని అన్నారు. మద్య పాన నిషేధం చేస్తానని సందు సందులో మద్యం షాపులు పెట్టిన ఘనుడు జగన్‌రెడ్డి అని అన్నారు. వచ్చేది తెలుగుదేశం - జనసేన ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు.

### ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

అమరావతి, చైతన్యరథం: పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారంటూ ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ తమ్మినేని సీతారాం అనర్హత వేటు వేశారు. గతంలోనే వల్లభనేని వంశీ, కరణం బలరామ్, మద్దాళి గిరిధర్, వాసుపల్లి గణేష్‌లపై చర్యలు తీసుకోవాలని టీడీపీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. అలాగే ఆనం రామ్‌నారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవిపై చర్యల తీసుకోవాలని వైసీపీ ఫిర్యాదు చేసింది. ఈ రెండు పార్టీల ఫిర్యాదులపై ఇటీవలే స్పీకర్ సీతారాం విచారణ నిర్వహించారు. సోమవారం నాడు వారిపై అనర్హతా వేటు వేస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. శాసనసభ ఎన్నికలకు మరో రెండువారాలలోపు షెడ్యూల్ రానున్న తరుణంలో ఈ చర్యలు తీసుకోవడం గమనార్హం.

## చేసిందేమీ లేక చంద్రబాబుపై

# జగన్ అవాకులు, చవాకులు

*టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి*

చిత్తూరు, చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చిత్తూరు జిల్లాకు ఏం చేశారన్నది ప్రజలందరికీ తెలుసునని, కుప్పం ప్రజలు చంద్రబాబును 35 ఏళ్లు ఓట్లువేసి గెలిపించారంటే ఎంత అభివృద్ధి చేశారన్నది అర్థం చేసుకోవాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. అటువంటి వ్యక్తికి, ఆయన వయసుకు కూడా కనీస గౌరవం ఇవ్వకుండా సీఎం జగన్ మోహన్ రెడ్డి కుప్పం పర్యటనలో మాట్లాడటం సబబుకాదన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ "టీడీపీ హయాంలోనే కుప్పం ప్రాంతానికి నీళ్లు వచ్చే విధంగా 90శాతం హంద్రీ-నీవా పనులు పూర్తిచేశారు. మిగిలిన పదిశాతంపనులు పూర్తిచేయడానికి వైసీపీ ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టింది. కుప్పంకే కాదు.. పులివెందులకు కూడా నీళ్లు ఇచ్చిన వ్యక్తి చంద్రబాబునాయుడు. నాడు ఎమ్మెల్సీగా ఉన్న సతీష్‌రెడ్డి పులివెందులకు నీళ్లిస్తేనే గడ్డం తీస్తానని శపథం చేసి.. నీళ్లు ఇచ్చిన తర్వాత కృతజ్ఞతగా చంద్రబాబు కాళ్లుమొక్కారు. వైఎస్ఆర్, జగన్ చేయలేని పని చంద్రబాబు చేశారని బహిరంగసభలో సతీష్ రెడ్డి ఆనాడు చెప్పారు. పులివెందులకు నీళ్లు ఎవరిచ్చారో సతీష్‌రెడ్డిని అడిగి తెలుసుకోండి. ఈరోజు ముఖ్యమంత్రి కుప్పం వెళ్లి చంద్రబాబుపై అవాకులు, చవాకులు మాట్లాడటం సిగ్గుచేటు. హత్యారాజకీయాలు చేస్తున్నది జగన్‌రెడ్డే.. వివేకానందరెడ్డి హత్య కేసులో ముద్దాయిలెవరో ప్రజలకు తెలుసు. తల్లి, చెల్లి ఈరోజు జగన్ గురించి ఎందుకు అసహ్యంగా మాట్లాడుతున్నారు? వివేకా కుమార్తె వైఎస్ సునీత జగన్‌కు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతున్నారో సమాధానం చెప్పాలి. ఎవరు.. ఎలాంటివాళ్లో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.



చిత్తూరు జిల్లా అభివృద్ధికి చంద్రబాబు ఎన్నో కార్యక్రమాలు చేశారు. క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, స్విమ్స్,పద్మావతి మహిళా యూనివర్సిటీ, అరవింద ఐ ఇనిస్టిట్యూట్ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక సంస్థలను చంద్రబాబునాయుడు జిల్లాకు తెచ్చారు. మీరు కడప జిల్లాకు చేసిన ఒక్క అభివృద్ధి పనిని చెప్పగలరా? సొంత చిన్నాయన హత్య కేసును ఐదేళ్లుగా తేల్చలేకపోయారు. మీ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఈరోజు కుప్పం వచ్చి చంద్రబాబుపై నిందలేస్తున్నారు. వైసీపీ హయాంలో పీలేరు నియోజకవర్గానికి గానీ, చిత్తూరు జిల్లాకు గాని మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ చేసిందేమీ లేదు. మదనపల్లి-చిత్తూరు హైవే 2017లో మంజూరైంది. పీలేరు, కలికిరి, వాయులపాడులో వంద పడకల ఆస్పత్రులు టీడీపీ హయాంలో మంజూరయ్యాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అటువంటి జగన్ మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు" అని కిశోర్‌కుమార్ రెడ్డి అన్నారు.

### చంద్రబాబు నిర్ణయమే నాకు శిరోధార్యం

**- బీకె పార్థసారధి**

అమరావతి, చైతన్యరథం: చంద్రబాబు నిర్ణయమే తనకు శిరోధార్యమని అనంతపురం జిల్లాకు చెందిన మాజీ ఎంపీ బీకే పార్థసారధి పేర్కొన్నారు. సోమవారం ఆయన టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఉండవల్లి నివాసంలో కలిశారు. బీకె పార్థసారధి పెనుగొండ నియోజకవర్గం నుండి టిక్కెట్ ఆశించారు. అయితే శనివారం విడుదల చేసిన తొలి జాబితాలో ఆ సీటును సవితకు కేటాయించారు. ఈ నేపథ్యంలో ఆయన చంద్రబాబును కలిశారు. గత నాలుగేళ్లలో నియోజకవర్గంలో తాను చేసిన పనుల గురించి వివరించారు. అయితే పార్థసారధిని అనంతపురం ఎంపీగా పోటీ చేయమని చంద్రబాబు సూచించారు. తను నిర్వహించిన అన్ని సర్వేల్లో అనంతపురం ఎంపీగా బీకె పార్థసారధి గెలుస్తాడని రిపోర్ట్ వచ్చిందని చంద్రబాబు చెప్పారు. చంద్రబాబు సూచనతో అంగీకరించిన పార్థసారథి తాను పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వ్యక్తిని కాదని అన్నారు. చంద్రబాబు నిర్ణయమే తనకు శిరోధార్యమని చెప్పారు. మరోవైపు ఇదే జిల్లాకు చెందిన మరో సీనియర్ నేత నిమ్మల కిష్టప్ప కూడా సోమవారం చంద్రబాబును కలిశారు. జిల్లాలో ఏదోక స్థానం నుండి తనకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు.

## విశాఖకు మరో మణిహారం

*- ఫ్లోటింగ్ బ్రిడ్జి కొట్టుకుపోవడంపై గంటా వ్యంగ్యం*

విశాఖ: విశాఖ బీచ్‌లో నిర్మించిన ఫ్లోటింగ్ బ్రిడ్జి కొట్టుకుపోవడంపై మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ లీడర్ గంటా శ్రీనివాస రావు ఏపీ సర్కారుపై మండిపడ్డారు. 'విశాఖ సిగలో మరో మణిహారం' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆర్కే బీచ్‌లో సముద్రంపై అలా తేలుతూ నడవచ్చు అనుకుంటే ఒక్కరోజుకే తేలిపోయింది..!. ఎంతో ఆర్భాటంగా రూ.1.60 లక్షల వ్యయంతో నిర్మించిన ఫ్లోటింగ్ బ్రిడ్జి మన్నిక ఒక్క రోజుతోనే ముక్కలవడంతో వారి దృఢత్వ నైపుణ్యం ఏంటో మరోసారి రుజువు చేశారు. ఆనాడు విశాఖ నగరంలో రూ.40 లక్షలు వ్యయంతో నిర్మించిన మోడల్ బస్‌షెల్టర్ నాలుగు రోజులకే కుప్పకూలింది. ఇప్పుడు ఇలా. మీరు ప్రతిదీ ఇలా కట్టడం అవుతుంది... వెనువెంటనే అది కూలడం కూడా అవుతుంది. ప్రచారాలకు తప్ప అభివృద్ధికి, నిర్మాణాలకు పనికిరాని ప్రభుత్వమని మరోసారి నిరూపితం అయ్యిందని గంటా శ్రీనివాస రావు మండిపడ్డారు.

ఒక చిన్న బస్ షెల్టర్, ఫ్లోటింగ్ బ్రిడ్జినే సక్రమంగా కట్టలేని వాళ్ళు రాజధాని, పోలవరం ప్రాజెక్టులను కట్టేస్తారంటే జనాలు నవ్వుకుంటున్నారు జగనన్న. ప్రజలు అంతా గమనిస్తూనే ఉన్నారు. మీ ప్రచారాల ప్రభుత్వానికి ఇక సమయం 50 రోజులే ఉంది జగన్మోహన్ రెడ్డి. ఇక ప్రజలు బై జగన్.. బై బై జగన్ అని చెప్పాల్సిన సమయం వచ్చేసిందని ఎక్స్ వేదికగా గంటా ధ్వజమెత్తారు.

# ధర్మవరంలో పోటీ చేసేది నేనే..
# టీడీపీ జెండా ఎగరవేసేది కూడా నేనే..!

- రాయలసీమ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తాం
- వాల్మీకుల ఆత్మీయ సమావేశంలో పరిటాల శ్రీరామ్

**ధర్మవరం (చైతన్యరథం)** : గత కొన్ని రోజులుగా ధర్మవరం నియోజకవర్గంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారని.. ఇక్కడ పోటీ చేసేది నేనే. టీడీపీ జెండా ఎగురవేసేది కూడా నేనేనని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో వాల్మీకుల ఆత్మీయ సమావేశం అట్టహాసంగా సాగింది. ముందుగా వాల్మీకులు భారీ ప్రదర్శన నిర్వహించారు. నాయకులతో కలిసి శ్రీరామ్ వాల్మీకి విగ్రహానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ... వాల్మీకులకు ఒక చరిత్ర ఉందని, సమాజానికి నాగరికత నేర్పింది వాల్మీకులేనని గుర్తు చేశారు. అసలు వాల్మీకి మహర్షికి ఆ పేరు ఎలా వచ్చిందన్నది శ్రీరామ్ వివరించారు. కుటుంబ బాంధవ్యాల గురించి గొప్పగా చెప్పిన వ్యక్తి వాల్మీకి మహర్షి అని అన్నారు. పరిటాల కుటుంబానికి బోయ కులస్తులకు చాలా అవినాభావ సంబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఆ రోజు పరిటాల శ్రీరాములుని హత్య చేసిన సమయంలో బోయ రామాంజనేయులు కూడా ప్రాణ త్యాగం చేసిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నా కుటుంబం వేరు.. వాల్మీకి కులస్తులు వేరు కాదని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఆ రోజు నుంచి నేటి వరకు అండగా నిలుస్తూ వచ్చారని. వచ్చే ఎన్నికల్లో కూడా ఒక సైన్యంలో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశమంతా వాల్మీకులు ఎస్టీ జాబితాలో



ఉంటే ఒక రాయలసీమలో మాత్రం బీసీలుగా ఉన్నారని అన్నారు. వాస్తవంగా బోయలు చాలా వెనుకబడి ఉన్నారని.. వారికి ఆర్థికంగా ఇతర వాటిపరంగా చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు. గత టీడీపీ హయాంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం దానిని పట్టించుకోకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు దీనిపై కచ్చితంగా దృష్టి సారిస్తారని. హామీ ఇచ్చారు. మరోవైపు వైసీపీ నాయకులు సామాజిక న్యాయం చేశామని చాలా గొప్పగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కనీసం వారికి కుర్చీని కూడా ఇవ్వకుండా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## టీడీపీకి ఓటువేసి పార్టీని గెలిపించాలి

- బద్వేలులో టీడీపీ బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రచారం

**బద్వేలు (చైతన్యరథం):** మరికొద్దిరోజుల్లో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ప్రజలంతా టీడీపీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో పార్టీని గెలిపించాలని టీడీపీ బీసీసెల్ రాష్ట్ర అధికారప్రతినిధి కొలవలి వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. సోమవారం బద్వేలు మున్సిపాలిటీ 18వ వార్డు బూత్ నెంబర్ 233 పరిధిలోని మంగళకాలనీ, పూసలవాడ, ముబారక్ నగర్ లలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు తెలియజేసే కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జ రోశన్న సతీమణి బొజ్జ అరుణమ్మ, తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ అభిబున్నిసా, స్థానిక టీడీపీ నాయకులు బద్వేలు వెంకటసుబ్బయ్య, వడ్డమాను గురుబ్రహ్మం, పొదిలి నరసింహ, రమణ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో టీడీపీ గెలుపు కోసం కృషి చేయాలి



- కార్యకర్తలకు సూచించిన మాజీ మంత్రి కాలవ
- రాయంపల్లిలో 30 కుటుంబాలు టీడీపీలో చేరికలు

**రాయదుర్గం(చైతన్యరథం):** నియోజకవర్గంలో టీడీపీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు సూచించారు. మండలం రాయంపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాల సభ్యులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. సోమవారం ఉదయం 11 గంటలకు మాజీమంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు సమక్షంలో రాయదుర్గంలో వారు టీడీపీలో చేరారు. కాలవ శ్రీనివాసులు టీడీపీ కండువాలు వేసి వారిని సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నరసింహులు, సురేంద్ర, రుద్రప్ప, శివశంకర్ తదితరులు ఉన్నారు. వీరితో పాటు 27 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గంలో టీడీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే పార్టీలో ఉన్నవారు, కొత్తగా చేరినవారూ సమన్వయంతో కలిసికట్టుగా ఎన్నికల్లో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కురుబ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ సారాతో ప్రజల ప్రాణాలను తోడేస్తున్న జగన్ రెడ్డి

- మద్యపాన నిషేధంపై మాట తప్పిన జగన్ రెడ్డి
- రాష్ట్రాభివృద్ధి చెందాలంటే జగన్ పోవాలి చంద్రన్న రావాలి
- పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



**రాయచోటి (చైతన్యరథం):** కల్తీ సారా మరణాలు,కల్తీ మద్యం,ప్రజల ఆరోగ్యం దెబ్బతినడం మరణాలు సంభవించడం,ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చీప్ లిక్కర్, కొత్త బ్రాండ్స్‌తో వైసీపీ ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని, అనారోగ్యాలతో ఆసుపత్రిపాలయ్యారని,అందులో 30 వేల మంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో 4 లక్షల బెల్ట్ షాపులు,మొబైల్ షాపులు పెట్టించి ప్రజల రక్తపు మాంసాలతో జగన్మోహన్ రెడ్డి వ్యాపారం చేస్తున్నారని మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారన్నారు. డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించడం లేదు సమాధానం చెప్పాలన్నారు? జగన్మోహన్ రెడ్డి అవినీతి కోసమే నగదు పేమెంట్ చేస్తున్నారని జగన్ మోహన్ రాజు ఆరోపించారు. జగన్ రెడ్డి మద్యం రేట్లను మూడు రేట్లు పెంచి, 52 నెలల తన పరిపాలనలో సుమారు రెండు లక్షల కోట్ల నాసిరకం మద్యం మమ్మీ వాటి ద్వారా లక్షల కోట్లు ఆదాయాన్ని పోగు చేసుకున్నాడన్నారు. అంతేకాకుండా ఇప్పటికే వైసిపి ప్రభుత్వం 15 సంవత్సరాల పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి 4 లక్షల కోట్లు అప్పు తెచ్చిందన్నారు. నాసిరకం మద్యంతో పాటు గంజాయి,డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు, నేరాలు రాష్ట్రంలో భారీగా పెరిగాయి అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.సుండుపల్లె మండల పార్టీ అధ్యక్షులు కళ్ళి రెడ్డప్ప ,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దప్పేపల్లి చంద్రమౌళి, సుండుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నంశెట్టి సుబ్రహ్మణ్యం, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి నేతి రమేష్,సుండుపల్లి మండల ఐ.టీడీపీ ఛాంపియన్ ఎల్ వి రమణ పాల్గొన్నారు.

## కంబదహాళ్‌లో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం

- పాల్గొన్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం (చైతన్యరథం):** పెద్ద కడబూరు మండలం పరిధిలోని కంబదహాళ్ గ్రామంలో శ్రీశ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. వాల్మీకి సోదరులు, గ్రామ నాయకులు, ప్రజలు, మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పాలకుర్తి తిక్కారెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలు వేసి సన్మానించారు. పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ వాల్మీకి మహర్షి శ్రీరాముని చరిత్ర రాసి ప్రపంచానికి తెలియ చేసిన మహానుభావుడు శ్రీ వాల్మీకి మహర్షిలు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, పెద్దకడుబూరు మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, రాష్ట్ర బీసీ సాధికార మెంబర్ కురువ మల్లికార్జున, ఆర్టిఎస్ నియోజకవర్గం అధ్యక్షులు చిన్నకడుబూరు, దశరథ రాముడు, పెద్దకడుబూరు మబ్బు ఆంజనేయులు, కమ్మలదిన్నె శ్రీను, నరసప్ప,మల్లకల్లు, కలిగిరి మల్లకల్లు, కోతి వెంకటేష్, వెంకటేష్ మురళి, శేఖర్, హనుమన్న, రంగన్న, ఐటిడిపి సభ్యులు కురువ కృష్ణ,దిద్ది నగేష్, వగరురు లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరులో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

- సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తున్న పులివర్తి నాని

**చంద్రగిరి (చైతన్యరథం):** నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయితీ వినాయక నగర్ జడ్పీ హైస్కూల్ నందు"మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులివర్తి నానికి జనసేన, టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఇంటి....ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి వివరించారు. మిని మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు.



## రాష్ట్రాభివృద్ధికి ఓటు వేయండి



- ప్రజలకు పిలుపునిచ్చిన జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో రాష్ట్రాభివృద్ధికి కృషి చేసే వారికే ఓటు వేయాలని నియోజకవర్గ ప్రజలకు టీడీపీ నేత జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రాజీవ్ గాంధీ నేషన్ పార్కు వద్ద నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. దోచుకోవడం దాచుకోవడం తప్ప జగన్ రెడ్డి సాధించింది ఏం లేదన్నారు. మరికొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో అభివృద్ధిని కాంక్షించే వారికి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెల పరిశుభ్రతకు టీడీపీ పెద్దపీట

## ఐదేళ్లుగా జగన్ ది ఉత్తమాట : సెల్ఫీ చాలెంజ్‌లో కాలవ



**రాయదుర్గం (చైతన్యరథం):** పట్టణ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా గ్రామాలను తెలుగుదేశం హయాంలో అభివృద్ధి చేశామని రాయదుర్గం టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజ్ లో భాగంగా డీ. హిరెహాల్ మండల కేంద్రంలో టీడీపీ హయాంలో నిర్మించిన భూగర్భ డ్రైనేజి వ్యవస్థపై సోమవారం ఆయన 46వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. మండల కేంద్రంలో బిసి,ఎస్సి కాలనీల్లో సుమారు 26 కిలోమీటర్ల మేర ఈ భూగర్భ డ్రైనేజి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అందులో 16 కిలో మీటర్లు రూ.2 కోట్ల వ్యయంతో పూర్తి చేశామని తెలిపారు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ మురుగు నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు డ్రైనెజి వ్యవస్థను నిర్మించామన్నారు. నాలుగున్నరేళ్లు గడుస్తున్నా మిగిలిన 10 కిలో మీటర్ల డ్రైనేజిని వైసిపి ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని కాలవ ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాల్లో కనీస సౌకర్యాలు, ప్రజా అవసరాలను తీర్చటంలో పూర్తిగా విఫలం చెందాడన్నారు. పల్లెల అభివృద్ధి పట్ల జగన్ సర్కార్ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. ఇలాంటి భూగర్భ డ్రైనేజిని నిర్మించడం వల్ల గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు దోమలు వ్యాప్తి చెందవన్నారు. అంటూ వ్యాధులు ప్రబలకుండా ఉండటానికి కూడా ఆస్కారం ఉంటుందన్నారు. అప్పటి పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ కేంద్ర ప్రభుత్వ నిధుల సహకారంతో గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. దాదాపు18 విభాగాల్లో నిధులను అనుసంధానం చేస్తూ వేల కిలోమీటర్లు సీ.సీ.రోడ్లు నిర్మించామని స్పష్టం చేశారు. తెలుగుదేశం పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాలవ శ్రీనివాసులు తెలిపారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి రాయదుర్గంలో తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజానీకానికి కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం !

**- కడపలో టీడీపీ అభ్యర్థి రెడ్డప్పగారి మాధవిరెడ్డి ప్రచారం**

కడప (చైతన్యరథం): బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ- జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్పగారి మాధవిరెడ్డి పార్టీ శ్రేణులను, ప్రజలను కోరారు. సోమవారం కడప నగరంలోని 33వ డివిజన్ పరిధిలోని చిలకలబావి ప్రాంతంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరర ఆమె మాట్లాడుతూ... టీడీపీ మినీ మేనిఫెస్టోలో రూపొందించిన అంశాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రంలోని వనరుల్ని దోచుకుంటూ రాష్ట్రాన్ని సర్వనాశం చేశాడని అన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సైకిల్ ముద్దు... వైసీపీ వద్దు



**- కమలాపురంలో ఖాళీ అవుతున్న వైసీపీ**

**కమలాపురం (చైతన్యరథం):** సైకిల్ ముద్దు.. వైసీపీ వద్దు అంటూ నియోజకవర్గంలోని పలువురు టీడీపీలో చేరడం శుభపరిణామం అని నియోజకవర్గ టీడీపీ నేత పుత్తా నరసింహారెడ్డి అని అన్నారు. వైసీపీ పాలనలో తమకు ఒరిగిన మేలు ఏమి లేదంటూ సోమవారం చెన్నూరు గ్రామానికి పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి పుత్తానరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని సర్వనాశం చేశారని అన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని, వైసీపీ పాలనను ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే బాబు రావాలి

**- నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెఈ.శ్యామ్ కుమార్**



**పత్తికొండ (చైతన్యరథం):** పట్టణం నందు లక్ష్మి టాకీస్ వెనక వీధి లక్ష్మి నగర్ నందు బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ టీడీపీ ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మినీ మేనిఫెస్ట్ అభివృద్ధి జరగాలన్న ప్రతి పథకం ప్రజలకు అందాలన్న రాష్ట్రంలో కచ్చితంగా తెలుగుదేశం పార్టీ గెలవాలని మినీ మేనిఫెస్ట్ పథకాలను వివరించారు.

**మహాశక్తి** : 'తల్లికి వందనం' పేరుతో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15,000 ' ఆడబిడ్డ నిధి' నుంచి 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ 1,500 ' దీపం ' పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**యువ గళం** : 20 లక్షల మంది యువతకు ఉపాధి..నిరుద్యోగులకు 'యువగళం నిధి ' నుంచి నెలకు రూ 3,000 నిరుద్యోగ భృతి

**అన్నదాత** : ప్రతి రైతుకు ఏటా రూ 20,000 ఆర్థిక సహాయం

**ఇంటింటికి నీరు** : "ఇంటింటికి మంచినీరు" పథకం కింద ప్రతి ఇంటికి రక్షిత త్రాగునీరు కొళాయి కనెక్షన్

**బీసీలకు రక్షణ చట్టం** : బీసీలకు రక్షణ చట్టం తెచ్చి... వారికి అన్ని విధాలా అండ

**పూర్ టు రిచ్:** పేదలను సంపన్నులను చేసే పీ4.. ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం. మినీ మేనిఫెస్ట్ ని ఇంటి ఇంటికి తిరుగుతూ మేనిఫెస్టో పత్రాలను ఇచ్చి కేఈ.శ్యామ్ కుమార్ పథకాల గురించి ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మాటతప్పి మడమతిప్పిన జగన్

**- మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీపై జగన్ కట్టుబడాలి**

**- మాజీ మంత్రి అమర్‌నాథ రెడ్డి**



**పలమనేరు (చైతన్యరథం):** మాట తప్పను మడమ తిప్పను అన్న జగన్ మోహన్ రెడ్డి మద్య నిషేధం విషయంలో తన మాట తప్పాడని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో మద్య నిషేధం చేయనిదే తాను ఓట్లు అడగనని జగన్మోహన్ రెడ్డి చేసిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. మద్యం రేట్లను 3 రెట్లు పెంచిన జగన్ రెడ్డి 57 నెలల నెలల పాలన లో సుమారు 2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటిద్వారా సమకూరిన లక్షకోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్ళాడన్నారు. నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారు అందులో 30 వేలమంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారన్నారు. జగన్ రెడ్డి నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు, నేరాలు భారీగా పెరిగాయయని తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో లక్షల సంఖ్యలో బెల్టు షాపులు పెట్టించి ప్రజల రక్తమాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారన్నారు. మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారు. డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించటం లేదని అవినీతి కోసమే నగదు పేమెంట్స్ చేస్తున్నారన్నారు. ఈ నాసిరకం మద్యంలో ఒక్క జగన్ మాత్రమే లక్ష కోట్ల కమిషన్ కొట్టేశారు. మిగితా వైకాపా నేతలు కూడా వేల కోట్ల రూపాయిలు కొట్టేశారని ఆయన విమర్శించారు.

## జగన్ విధ్వంసంతో నష్టపోయిన ఏపీ



**- బాబుతోనే రాష్ట్రానికి పూర్వవైభవం సాధ్యం**

**- భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ (చైతన్యరథం):** రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి జరిగిన నష్టం కంటే అధికంగా జగన్ పాలనలో విధ్వంసం చోటుచేసుకుందని మాజీమంత్రి భూమా అఖిలప్రియ వ్యాఖ్యానించారు. ఒక్కఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని జగన్ రెడ్డి చీకట్లోకి నెట్టారని అన్నారు. దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని, రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. వైసీపీ పాలనపై విరక్తి చెంది పలువురు వైసీపీ కార్యకర్తలు నేడు టీడీపీలో చేరుతున్నారని, సోమవారం పలువురు వైసీపీకి చెందిన వారు భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. భవిష్యత్తులో వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఆమె అన్నారు. నిత్యావసరాల ధరల నుంచి చెత్త పన్ను, మరుగుదొడ్డి పన్నులంటూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని అన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని, ఒకచేత్తో రూ. 10 ఇచ్చి మరో చేత్తో రూ.100 కొట్టేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ వైసీపీ నాయకులు చెప్పినట్లు నడుచుకుంటుందని, అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని అన్నారు. చదువుకున్న యువతకు ఉపాధి లేకు పక్కరాష్ట్రాలకు తరలిపోతున్నారని అన్నారు. గాడితప్పిన పాలన తిరిగి గాడిలో పడాలంటే వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భూమా అఖిలప్రియ భర్త భార్గవ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.



సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన నియోజకవర్గం తెలుగుదేశం- జనసేన ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు, గోరంట్ల మండల టీడీపీ నాయకులు, జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# "గద్దె" గెలుపు నల్లేరుపై నడకే

**- రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ**



**విజయవాడ తూర్పు (చైతన్యరథం) :** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, సొంత నిధులతో సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తూ విజయవాడ తూర్పు నియోజకవర్గంలో మూడవ సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న గద్దె రామమోహన్ గెలుపు నల్లేరుపై నడకేనని తెదేపా రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ అన్నారు. సోమవారం ఉదయం అశోక్ నగర్ లో తూర్పు తెదేపా కార్యాలయంలో రామలింగేశ్వర నగర్కు చెందిన దివ్యాంగుడు ఏసురాజుకు రూ.35 వేలు విలువ చేసే కృత్రిమ కాలును గద్దె రామమోహన్ సొంత నిధులతో అందజేశారు.

ఈ సందర్భంగా తేదేపా రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ గద్దె రామమోహన్ వద్దకు ఏ సమస్యతో ఎవరు వచ్చినా కాదనకుండా సాయం చేయడం ఆయనకున్న సేవాభావానికి నిదర్శనమన్నారు. ఒక సమాన్యుడికి కూడా అందుబాటులో ఉండే గద్దె రామమోహన న్ను ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత తూర్పు నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు.

## బాబు రావాలి - బాగు చేయాలి" పుస్తకావిష్కరణ



-హాజరైన మాజీమంత్రులు కన్నా, ఆనందబాబు

**సత్తెనపల్లి (చైతన్యరథం) :** ప్రముఖ రచయిత్రి మండలి శారదాదేవి రచించిన నవ్యాంధ్ర రాష్ట్రం- బాబు రావాలి, బాగుచేయాలి, రాష్ట్ర భవిష్యత్ మారాలి అనే పుస్తకాన్ని మాజీమంత్రి, సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. సత్తెనపల్లి రఘురాంనగర్ ప్రజావేదిక వద్ద నిర్వహించిన ఆవిష్కరణ కార్యక్రమానికి మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... మన్నవ శారద దేవి రాసిన ఏపీ హేట్స్ జగన్ అనే పుస్తకాన్ని గతంలో సత్తెనపల్లిలో విడుదల చేశామని, రెండో పుస్తకం నవ్యాంధ్ర రాష్ట్రం - బాబు రావాలి బాగు చేయాలి రాష్ట్ర భవిష్యత్తు మారాలి అనే పుస్తకాన్ని ఇప్పుడు ఆవిష్కరించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుత ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు బాధితులిగా మారారని అన్నారు. సైకో మనస్తత్వం గల వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటే ఎలా ఉంటుందో రాష్ట్రప్రజలు చవిచూశారన్నారు. నవరత్నాల పేరుతో అధికారంలోకి వచ్చి, సంక్షేమ కార్యక్రమాల పేరుతో కూడా దోపిడీ చేస్తున్నారని చెప్పారు. పదిరూపాయలు ఇచ్చి వంద కొట్టేస్తున్నారని తెలిపారు. విశాఖపట్నంలో దొంగలు ముఠాపడి దోచుకుంటున్నట్లుగా రాబందులు జగన్ అండ్ కో దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. చంద్ర బాబు నాయుడు 14 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు కన్నా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వైవి అంజనేయులు, రాష్ట్రకార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి యేలినీడి రామస్వామి, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ మరేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నా సమక్షంలో టీడీపీలోకి చేరికలు



సత్తెనపల్లి నియోజకవర్గంలో వైసీపీకి చెందిన 100మంది యువకులు మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యాన టీడీపీలో చేరారు. సత్తెనపల్లి రఘురాం నగర్ ప్రజావేదికలో జరిగిన ఒక కార్యక్రమంలో పార్టీలో నూతనంగా చేరిన వారికి కన్నా పసుపుకండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ... యువతకి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం-జనసేన కూటమి ప్రభుత్వం రాగానే, మళ్లీ రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. షేక్ దూద్ కె షేక్ మొహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగా. ఈ కార్యక్రమంలో యెల్లినేడి రామస్వామి రాంబో బుడే, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మద్యనిషేధం చేస్తానన్న హామీ ఏమైంది జగన్ రెడ్డి?

**- మాట తప్పను - మడమ తిప్పను అంటే ఇదేనా**

**- సీఎం జగన్ రెడ్డిపై టీడీపీ నేత నెట్టెం రఘురామ్ మండిపాటు**



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** మద్యనిషేధం చేసిన అనంతరమే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని అధికారం చేపట్టిన జగన్‌రెడ్డి ఐదేళ్లుగా రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారించి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ఆగ్రహ వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పదేపదే చెప్పే మాట తప్పను మడమ తిప్పను అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం జగ్గయ్యపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మద్యం రేట్లను మూడు రెట్లు పెంచి 57 నెలల నాసిరకం మద్యాన్ని ప్రజలకు అమ్మి వాటిద్వారా కోట్ల రూపాయాలు దోచుకున్నారని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నాసిరకం మద్యం తాగి దాదాపు 35 లక్షల మంది అనారోగ్యం బారినపడి మరణించగా... అందులో 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ కు కేరాఫ్ అడ్రస్ గామార్చేసి యువతను నిర్వీర్యం చేశారని అన్నారు. జగన్ రెడ్డి నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు, నేరాలు భారీగా పెరిగాయని అన్నారు. రాబోయే 15 ఏళ్ళ పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి రూ.40 వేల కోట్లు అప్పు తెచ్చి ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజల రక్తమాంసాలతో జగన్ రెడ్డి వ్యాపారం చేస్తున్నారని అన్నారు. మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేపడుతున్న ప్రభుత్వం... డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించడం లేదో చెప్పాలన్నారు. మద్యం అక్రమ వ్యాపారం మొత్తం జగన్, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి సిండికేట్ ద్వారానే జరుగుతుంది. మద్యం మహమ్మారికి వీరే బాధ్యులని అన్నారు.

# ఉమ్మడి సభకు కొత్తపేట నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలి

**– కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన ఉమ్మడి సమావేశంలో సత్యానందరావు పిలుపు**



**కొత్తపేట (చైతన్యరథం):** ఈ నెల 28 వ తారీఖున తాడేపల్లిగూడెంలో జరగబోయే తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి సభకు కొత్తపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని పొత్తు పార్టీల ఉమ్మడి అభ్యర్థి బందారు సత్యానందరావు పిలుపునిచ్చారు. కొత్తపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ రెండు పార్టీలు కలిపి తనను కొత్తపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలని, ఇందుకు సహకరించిన ఇరు పార్టీల శ్రేణులకు కృతజ్ఞతలు తెలిజేశారు. వైసీపీ పాలనను అంతమొందించి ప్రజాపాలన తీసుకురావడానికి అందరూ కృషి చేయాలని కోరారు. తాడేపల్లిగూడెంలో ఈ నెల 28 వ తారీఖున జరగబోయే ఉమ్మడి సభను విజయవంతం చేయడం ద్వారా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో వైసీపీకి ఓటమి సంకేతాలు పంపాలని అన్నారు. కొత్తపేట నియోజకవర్గం నుండి టీడీపీ, జనసేన శ్రేణులు ఏవిధంగా వెళ్లాలనేది ఈ సమావేశంలో కార్యాచరణ రూపొందించుకున్నామని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం రైతు ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ, పల్లి శాంత కుమారి, చిక్కం శివాజీ నాయుడు, డీఎస్పీ నాయుడు, బాబీ, వాకద శ్రీను, వెలుగుబంటి సాయి, చోడపానీడి సూరిబాబు, బందారు గంగరాజు, మరియు కొత్తపేట, ఆత్రేయపురం, రావులపాలెం, అలమూరు మండలాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత, పెద్దఎత్తున మహిళలు, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం- జనసేన ప్రభుత్వంతోనే రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యం!

**- మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ (చైతన్యరథం) :** తెలుగుదేశం- జనసేన ప్రభుత్వంతోనే ఏపీ రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం ఆర్‌ఎస్ గార్డెన్స్ నందు ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ ఐటీ ప్రొఫెషనల్ వింగ్ వారు నిర్వహించిన "టౌన్ హాల్ మీటింగ్" లో విశ్లేషకులు, విశ్రాంత ఉద్యోగులు, న్యాయవాదులు,అనేక ప్రజా సంఘాల నేతలతో కలసి సమావేశంలోతంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ..నాన్నగారి హఠాన్మరణంతో రాజకీయాలలోకి వచ్చిన నన్ను మీ సొంత ఆడపడుచులా భావించి నా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ ప్రతి కార్యక్రమంలో నా వెంట ఉండి మీరు అందిస్తున్న సహాయ సహకారాలకు ఎల్లవేళలా మీకు శిరస్సు వంచి నా నమస్సుమాంజలి అంటూ ఆమె అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు మూతపడ్డాయని, గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో వేదాద్రి కంచెల ఎత్తిపోతల పథకాన్ని ఐదు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి నీళ్లు పారించి రైతన్న పంట పొలాలకు నీళ్లను అందించామన్నారు. ఒక్క ఛాన్స్ మాయతో అధికారం పోయిన తరువాత గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో మంజూరు కాబడిన చింతలపూడి, వెంకటమ్మ కట్టా, పోవురు స్కీమ్ II ఇలా ఎన్నో స్కీములను కేవలం కక్షపూరితనంతోనే నిలిపివేసి రైతన్నను అధికార పార్టీ నేతలు ముప్పుతిప్పలు పెట్టారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

సుబాబుల రైతన్నలు కష్టాలు వర్ణనాతీతమని, పంటలకు గిట్టుబాటు ధర లేదు, రైతు సబ్సిడీలు, ఇలా ఎన్నో రైతు సంక్షేమ కార్యక్రమాలను నిలిపివేసిన దుర్మార్గ ప్రభుత్వం వైసీపీయేనని ఆమె మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. హోమ్ మినిస్టర్లు సాక్షాత్తు మహిళల అయిన తాడేపల్లి ప్యాలెస్ పిల్లి జగన్ రెడ్డి ఇంటికి కూత వేటు దూరంలో మహిళలపై అఘాయిత్యాలు జరిగిన ఏ ఒక్క కేసులో కూడా పురోగతి లేదని, వారి కుటుంబాలను ఆదుకున్నది లేదని ఆమె వాపోయారు. ప్రభుత్వ ఉద్యోగస్తులను నట్టేట ముంచిన పార్టీ వైఎస్ఆర్ పార్టీ వారికి డీఏలు, ఇంక్రిమెంట్లు వారికి రావలసిన లాభాలను కూడా మింగేసిన ఏకైక ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డినని ఆమె అన్నారు. యువతకి ఉపాధి లేదు, పరిశ్రమలు లేవు, ఉద్యోగాలు రావు.. యువత మొత్తం గంజాయి మత్తులో జోగుతోంది . దేశంలో ఎక్కడ గంజాయి దొరికిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని చెప్పుకోవలసి రావటం మన దౌర్భాగ్యమని అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు విద్యా ప్రమాణాలు పూర్తిగా మంట కలిసిపోయాయి. విద్యార్థుల భవిష్యత్తు అఘమ్య గోచరంగా మారిందన్నారు. తెలుగుదేశం-జనసేన సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుతోనే రానున్న రోజులలో ఎన్నో రకాల బ్రిడ్జిలు, రవాణా సదుపాయాలు ఎన్నో రకాల పరిశ్రమలు తప్పకుండా వస్తాయని, యువత భవితకు భరోసా అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు.

చంద్రబాబు నాయుడుపై పూర్తి విశ్వాసంతోనే ఈరోజు ఎక్కడికక్కడ వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయన్నారు. ఈరోజు అనాసాగరం గ్రామం నుంచి వైఎస్ఆర్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన 40 కుటుంబాల వైసీపీ నేతలకు పేరుపేరునా నా హృదయపూర్వక అభినందనలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐటీ ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, గుదే రమేష్, సతీష్, అలానే ఈ కార్యక్రమానికి విచ్చేసిన వివిధ ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు,విశ్రాంత ఉద్యోగులు, రైతులు తెలుగుదేశం జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ఒక్క ఛాన్స్ అని నమ్మించి... యువతను రోడ్లపాలు చేసిన జగన్

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు
- 'మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్' కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి

చిలకలూరిపేట (చైతన్యరథం): ఒక్క ఛాన్స్ అన్న మాట నమ్మిన పాపానికి యువతను రోడ్డున పడేసిన ఘనుడు సీఎం జగన్ అని ధ్వజమెత్తారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. 2019 ఎన్నికలకు ముందు జగన్ అమలు చేయలేని హామీలిచ్చి యువతతో ఓట్లు వేయించుకొని మోసం చేశారని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతితో పాటు రకరకాల హామీలిచ్చి వంచన చేసిన మోసగాడు జగన్ అని విమర్శించారు. అందుకే ఈసారి రాష్ట్రంలో యువత తొలిసారిగా వేసే ఓటు దేశ, రాష్ట్ర గతిని మార్చేదిగా ఉండాలన్నారు ప్రత్తిపాటి. ఆ దిశగా రాష్ట్ర గతిని మార్చగల నేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ మాత్రమేనని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాటి హాజరయ్యారు. తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ అధ్యక్షురాలు తేజస్వి పొడపాటి, జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతకు జగన్ చేసిన ద్రోహంపై తీవ్రస్థాయిలో చురకలు వేశారు ప్రత్తిపాటి. రానున్న ఎన్నికల్లో యువ ఓటర్లందరూ ప్రగతి, యువత భవిష్యత్తు కోసం ఆలోచించి ఓటేయాలని కోరారు. ఓటు హక్కుతో దేశ, రాష్ట్ర భవిష్యత్తునే కాకుండా మన భవిష్యత్తు కూడా ఏవిధంగా ఉండాలో నిర్ణయించుకునే సువర్ణ అవకాశం ఐదేళ్లకు ఒకసారి మాత్రమే వస్తుందని. దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజకీయా పార్టీలను ముందుండి నడిపించే స్థాయికి యువత ఎదగాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. యువతతోనే దేశానికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అదే సమయంలో తెదేపా-జనసేన ప్రభుత్వం వస్తే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా తమ భవిష్యత్తు కావాలంటే తెదేపా-జనసేన ప్రభుత్వం ఏర్పడాలని, జగన్ పోవాలని యువత మొత్తం కోరుకుంటున్నారని అన్నారు. మా భవిష్యత్తు మారాలనే ఆలోచనలో యువత ఉందన్నారు.



అందుకే తెదేపా, జనసేన ఎక్కడ సభలు పెట్టినా యువత ముందు ఉంటున్నారని వెల్లడించారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌కు యువత బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన తెలుగు ప్రొఫెషనల్స్ విభాగం కన్వీనర్ తేజస్విని పొడపాటి 2024లో జరగబోయే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు, రాష్ట్రానికి చాలా కీలకమన్నారు. రాబోయే ఎన్నికలు రెండు పార్టీల మధ్యనో.. రాజకీయ పార్టీల నాయకుల మధ్యనో కాదని.. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించబోయే ఎన్నికలని ఆమె అభిప్రాయపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా అనేక రంగాలకు చెందిన ప్రొఫెషనల్స్, యువతతో పాటు ప్రతిఒక్కరూ ముఖ్య పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. తొలిసారి ఓటు వేయబోతున్న యువత నిర్ణయం చాలా కీలకం కాబోతుందని వ్యాఖ్యానించారు. తర్వాత మాట్లాడిన జనసేన స్థానిక నాయకుడు తోట రాజా రమేష్ భవిష్యత్తులో తమకు ఎవరు ఉన్నత భవిష్యత్తు కల్పిస్తారు, ఉద్యోగ భద్రత ఎవరు కల్పిస్తారనే దానిపైనే రాష్ట్ర యువత మొత్తం ఆలోచన చేస్తోందన్నారు. ప్రస్తుతం జగన్‌రెడ్డిపై ఎంత అపనమ్మకం ఉందో యువత మాటల్లోనే స్పష్టమవుతుందని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో ప్రతి విద్యార్థితో మమేకమై మేము వస్తే ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి జగన్‌రెడ్డి దగా చేశారని విమర్శించారు. ఐదేళ్లలో ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకుండా జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారని ఎద్దేవా చేశారు. ఉద్యోగ అవకాశాలు లేక మద్యం, గంజాయి మత్తులో యువత ఉందన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు, ఉద్యోగాలు రాలేదు కానీ రాష్ట్రం నుంచి గంజాయి మాత్రం ఎగుమతి అవుతోందని ఎద్దేవా చేశారు. ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వస్తేనే సాధ్యమని యువత మొత్తం భావిస్తోందన్నారు.

## వైసీపీకి గుడ్ బై.....తెలుగుదేశం పార్టీకి జై




- శ్రీరాం తాతయ్య సమక్షంలో టీడీపీలోకి వైసీపీ 10 వార్డు మెంబర్ తో సహా పది కుటుంబాలు చేరిక

జగ్గయ్యపేట (చైతన్యరథం): నియోజకవర్గం, నందిగామ మండలం, దాములూరు గ్రామంలో గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి 10 వ వార్డు మెంబర్ మంద ముత్తయ్య తో పాటు మంద హరికృష్ణ, మంద ఏసోబు, మంద చందు, కందుకూరి సంగమేశ్వర రావు, పార్వపు కోటి, అరిగల వెంకటేశ్వరరావు, బలుసుపాటి సంగమేశ్వర రావు, గుంజి శ్రీనివాసరావు, గుడిపూడి వెంకటేశ్వరరావు 10 కుటుంబాలు వైయస్సార్సిపి పార్టీకి గుడ్ బై చెప్పి దాములూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి గోపీనాథ్, నేలవెల్లి సిద్ధార్థ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తాతయ్య పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తాతయ్య గెలుపు కోసం చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు శాయిశక్తుల పనిచేస్తామని వారు స్పష్టం చేశారు. తాతయ్య మాట్లాడుతూ..రాబోయే మన ప్రభుత్వంలో పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు బాధ్యత ఉంటుందని తాతయ్య తెలియజేశారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కుటుంబ సభ్యులు లాగా చూసుకుంటానని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బురుగుబండ్ల కృష్ణారావు, గుంజి వీరయ్య, మంద నరేష్, మందా రాము పాల్గొన్నారు.

## జగ్గంపేటలో పేదలకు ఉచితంగా అన్నదానం



జగ్గంపేట (చైతన్యరథం) : స్థానిక ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈవారం జగ్గంపేట మండలం గొల్లలకుంట గ్రామానికి చెందిన తిరుమలరాజు మురళి రాజు ఆర్థిక సహాయంతో ఈ వారం అన్న క్యాంటీన్ లో అన్నదానం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండల టీడీపీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం, హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా భద్రం మాట్లాడుతూ.. రేపు రాబోయే టీడీపీ - జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ అన్న క్యాంటీన్లు తెరుచుకుంటాయని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పేదలకు ఐదు రూపాయలకే అన్నం పెడితే ఈ సైకో జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదల నోటికాడ అన్నం లాగినట్టుగా వాఅన్నా క్యాంటీన్ రద్దు చేయడం రాక్షస చర్య అని అన్నారు.

## వీరవల్లి రైల్వే ఆర్.ఓ.బి పనులు వెంటనే పూర్తి ప్రారంభించాలి

- ఘనంగా కోడూరుపాడు అండర్ పాస్ ప్రారంభోత్సవం
- రైల్వే అధికారులకు వినతి పత్రం సమర్పించిన రాష్ట్ర రైతు సంఘాల నేతలు



గన్నవరం (చైతన్యరథం) : కేంద్ర రైల్వే శాఖ అధ్వర్యంలో సోమవారం ఉదయం భారత ప్రధాని నరేంద్ర మోడీ ద్వారా 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు/అండర్ పాస్ లను వర్చువల్ గా ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేశారు. దీనిలో భాగంగా కృష్ణాజిల్లా బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామంలో విజయవాడ-విశాఖపట్నం సెక్షన్‌లో ఎల్.సీ నెం.330 లెవెల్ క్రాసింగ్ స్థానంలో అండర్ పాస్‌ను స్థానిక రైల్వే అధికారులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్,కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు,మాజీ జెడ్పీటీసీ సభ్యులు వేగిరెడ్డి పాపారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు తదితరులు వీరవల్లి రైల్వే అర్.ఓ.బి పనులను వెంటనే ప్రారంభించాలని విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ కు రాసిన వినతి పత్రాన్ని దక్షిణ మధ్య రైల్వే ఏలూరు అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీరు పి. సంతోష్ కుమార్ కు పూర్తి వివరాలతో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ..ఇదే సెక్షన్ లో గతంలోనే కేంద్ర రైల్వే శాఖ వీరవల్లి రైల్వే గేటు స్థానంలో రోడ్డు ఓవర్ బ్రిడ్జి పనులను నిర్మాణానికి ఫీజుబిలిటీ ఇచ్చిందని, విజయవాడ-విశాఖపట్నం సెక్షన్ లో ఇటు నియోజకవర్గ కేంద్రమైన గన్నవరానికి అటు రెవెన్యూ డివిజన్ అయినటువంటి నూజివీడుకు అనుసంధానముగా ఉన్న ప్రస్తుత వీరవల్లి ఎల్.సి నెం.331 మాన్యువల్ గేటు అవతల ప్రక్కన మల్లవల్లి పారిశ్రామిక వాడ,మోహన్ స్పిన్ టెక్స్,ఎన్.ఎస్.ఎల్ తదితర భారీ పరిశ్రమలు ఉండటం వల్ల రద్దీ సమయాల్లో గేటు మూసినప్పుడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని,ఈ తీవ్ర పరిస్థితి దృష్ట్యా ఇప్పటికే కేంద్ర రైల్వే శాఖ కన్ స్ట్రక్షన్ డిపార్ట్మెంట్ ద్వారా మంజూరైన ఎల్.సీ. నెం.331 మాన్యువల్ గేట్ స్థానంలో ఆర్.ఓ.బీ కి వెంటనే టెండర్లు పిలిచి పనులను ప్రారంభించాలని విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ కి విజ్ఞప్తి చేశారు.

## కలిసి అడుగేద్దాం... అభివృద్ధిలో పోటీ పడదాం

- వచ్చే ఐదేళ్లలో సమస్యల్లేని గ్రామాల్ని తయారు చేసుకుందాం
- పల్లె బాట కార్యక్రమంలో వర్ల కుమార్ రాజా హామీ

పామర్రు (చైతన్యరథం): సమస్యల్లేని నియోజకవర్గాన్ని తయారు చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరం శ్రమిద్దామని పామర్రు టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. పల్లెబాట 21వ రోజు తోట్లవల్లూరు మండలం గరిగపర్రు, కనకవల్లి, పెలమకూరు గ్రామాలలో పర్యటించారు. వేలాదిగా తరలి వచ్చిన జన సందోహం మధ్య పర్యటన సాగింది. గతంలో ప్రతి గ్రామాన్ని పచ్చగా తయారు చేసుకున్నాం. రోడ్లు, పంట కాలువలు మెరుగుపర్చుకున్నం. కానీ, గత ఐదేళ్లుగా జగన్ రెడ్డి గ్రామీణా భివృద్ధిని నాశనం చేశాడు. పంచాయతీల నిధులు బొక్కేశాడు. అభివృద్ధికి అలవాలంగా నిలిచే గ్రామాలను సమస్యలకు కేంద్రంగా మార్చారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కి నియోజకవర్గంలోని ప్రజల వనరుల్ని దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేకుండా పోయింది. ల్యాండ్ శాండ్ వైన్ మైన్ మాఫియాలతో నియోజకవర్గాన్ని చెరబట్టాడు. ఇలాంటి దుర్మార్గుల నుండి నియోజకవర్గాన్ని కాపాడుకుందాం. ప్రతి పల్లెనూ ప్రగతి పథంలో నడిపిస్తా. వచ్చే ఐదేళ్లలో సమస్యల్లేని నియోజకవర్గమే లక్ష్యంగా గ్రామాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాను. ప్రగతి పథం పుస్తకంలో రాసుకున్న ప్రతి సమస్యనీ పరిష్కరించి తీరుతా. ఆ తర్వాతే మళ్లీ ఎన్నికల ప్రచారంలో అడుగు పెడతా. ఇన్నాళ్లూ పెత్తందారుల ప్రతినిధిగా కైలే చేసిన అరాచకాన్ని చూశారు. ఇకపై.. ప్రజల పక్షాన నిలిచే, అభివృద్ధిని ఆకాంక్షించే తెలుగుదేశం పాలనలో నియోజకవర్గ అభివృద్ధి చూపిస్తానని వర్ల కుమార్ రాజా హామీ ఇచ్చారు.



# విపక్ష సభలకు జనం చప్పట్లే జగన్ సర్కారుకి చావుడప్పులు

## తాడేపల్లిగూడెం టీడీపీ - జనసేన ఉమ్మడి సభ ఏర్పాట్లు పరిశీలించిన నేతలు



[illegible]

## మద్యనిషేధంపై మడమ తిప్పిన జగన్ రెడ్డి

- ఏపీలో లభించే బ్రాండ్లన్నీ జే బ్రాండ్సే - మన్నవ మోహనకృష్ణ



[illegible]

## నారా లోకేష్ ఆర్థిక సహకారంతో స్వర్ణకారులకు 5 విడత వృత్తి పరికరాలు పంపిణీ



[illegible]

## యువత భవిష్యత్తుకు బాబు భరోసా

- మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్ పోస్టర్ ఆవిష్కరించిన టీడీపీ నేత మొహమ్మద్ నసీర్



[illegible]

## రాష్ట్ర భవిష్యత్తుకు బాబు సీఎం కావాలి

- పల్నాడు టీడీపీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు



[illegible]

# ఎస్పీ-కాంగ్రెస్ కూటమి..
# బిజెపిని నిలువరించగలదా?

- బలంగా కన్పిస్తున్న బిజెపి
- కొత్తగా చేరిన మిత్రులు
- సంస్థాగతంగానూ పటిష్టం
- ప్రభుత్వ వ్యతిరేకతపైనే ఆధారపడిన ప్రతిపక్షం

ఎస్పీ: రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం ఉత్తరప్రదేశ్‌లో ఎస్పీ-కాంగ్రెస్ కూటమి మధ్య పొత్తు కుదిరింది. కాంగ్రెస్ 17 సీట్లలో పోటీ చేస్తుండగా...సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) 63 స్థానాల్లో పోటీ చేస్తోంది. [illegible]

**బిజెపి ఖాతాలో 50 శాతంపైగా ఓట్లు**

ఉత్తరప్రదేశ్‌లో వరుసగా రెండోసారి రాష్ట్ర ప్రభుత్వాన్ని నడుపుతోంది బిజెపి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 51 శాతం ఓట్లను సాధించింది. ఆ ఎన్నికల్లో ఎస్పీ, బీఎస్పీ, ఆర్ఎల్‌డీ కలిసి పోటీ చేసినప్పటికీ 40 శాతం ఓట్లను దాటలేకపోయారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో 73 సీట్లను ఎన్డీయే గెలుచుకున్నప్పటికీ ఓట్ల శాతంలో [illegible]



బిజెపికి కొత్తగా చేరిన మిత్రులు

[illegible]

**బలంగా కనిపిస్తున్న బిజెపి**

[illegible]

**ప్రభుత్వ వ్యతిరేకతే ప్రధాన ఆయుధం**

[illegible]

## అగ్నిపథ్ కారణంగా యువతకు అన్యాయం




- రాష్ట్రపతికి మల్లిఖార్జున ఖర్గే లేఖ

ఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. అగ్నిపథ్ పథకం కారణంగా సాయుధ దళాలలో యువతకు అన్యాయం జరుగుతోందని [illegible]

"బీజేపీ సర్కార్ సాయుధ దళాల్లో నియామకాన్ని [illegible]" అని ఖర్గే లేఖలో పేర్కొన్నారు.

## ఎన్డీయేలోకి తమిళ మానిలా కాంగ్రెస్

**- లోక్‌సభ ఎన్నికల్లో బిజెపితో కలిసి పోటీ**



చెన్నై: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో [illegible]

## రావి నదిపై ప్రాజెక్ట్ పూర్తి

**- పాకిస్తాన్‌కు ఆగిన నీళ్లు**



[illegible]

## జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో పూజలకు హైకోర్టు ఓకే

**- దిగువ కోర్టు ఉత్తర్వులకు సమర్థన**



అలహాబాద్: జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో పూజలు [illegible]


జె-బ్రాండ్స్
తయారీ - నాదే
లాభాలు - నాకే
అమ్మేది - నేనే